# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 20 డిసెంబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 12


### తైక్వాండో రాష్ట్ర కార్యదర్శిగా

## రేగడిమైలారం వాసి

**- అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి**



**కొడంగల్ నినాదం :** తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల సీఎం క్యాంపు కార్యాలయంలో తైక్వాండో 6వ డాన్ మాస్టర్ ఎ. ప్రవీణ్ కుమార్‌ను సిఎం అభినందించారు. మాస్టర్ ప్రవీణ్ కుమార్ సాధించిన విజయాలను ముఖ్యమంత్రి గుర్తించి, జనవరి 2025లో కొరియాలో జరగనున్న 7వ డాన్ తైక్వాండో పరీక్షకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో తైక్వాండో అభివృద్ధికి సహకరిస్తానని మాస్టర్ ప్రవీణ్ కుమార్‌కు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అదేవిదంగా.. తెలంగాణ ఒలింపిక్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ , తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శిగా మాస్టర్ ప్రవీణ్ కుమార్ నూతన బాధ్యతలని ఈ సందర్భంగా అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలోతైక్వాండో కార్యకలాపాలు , పరిణామా లపై ముఖ్యమంత్రి చురుకైన పాత్ర, అభిరుచి పట్ల మాస్టర్ ప్రవీణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

## వీధి వ్యాపారులను ఇబ్బంది పెట్టకండి

- **వాళ్లది రెక్కాడితే డొక్కాడని పరిస్థితి**
- **వాళ్ల పొట్టకొట్టేలా వ్యవహరించకండి**
- **కరీంనగర్ సీపీ, మున్సిపల్ కమిషనర్లను కోరిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్, డిసెంబర్ 19(నినాదం న్యూస్) :** కరీంనగర్ లో వీధి వ్యాపారులను వేధిస్తున్నారని పేర్కొంటూ ఈరోజు పెద్ద ఎత్తున వీధి వ్యాపారులు ధర్నా చేయడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఢిల్లీలో బిజీబిజీగా కేంద్ర మంత్రి ఉన్నారు. అయితే వీధి వ్యాపారుల ధర్నా చేస్తున్న విషయాన్ని స్థానిక బీజేపీ నేతలు ఆయన ద్రుష్టికి తీసుకొచ్చిన వెంటనే కరీంనగర్ పోలీస్ కమిషనర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లకు ఫోన్ చేశారు. పొట్ట కూటి కోసం వీదుల్లో వ్యాపారం చేసుకుంటున్న వాళ్ల వస్తువులను స్వాధీనం చేసుకుంటూ, ఫైన్లు వేస్తూ ఇబ్బంది పెడుతున్న విషయాన్ని వారి ద్రుష్టికి తీసుకొచ్చారు. వాళ్లంతా రెక్కాడితే డొక్కాడనోళ్లు. ఫైన్ల పేరుతో వేధించకండి. వాళ్ల పొట్టకొట్టేలా వ్యవహరించకండి. మానవతా ధ్రుక్పథంతో వ్యవహరించి వాళ్లతో సామరస్యపూర్వకంగా మెలగండి అని కోరారు. ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రత్యామ్నయ చర్యలు తీసుకోవాలని కోరారు.

## నీ పాట తెలంగాణ బలగాన్నీ మళ్లీ చాటింది : కేటీఆర్



**హైదరాబాద్, డిసెంబర్ 19(నినాదం న్యూస్)** ప్రముఖ జానపద కళాకారుడు బలగం మొగులయ్య మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పాటకు చలించని హృదయం లేదన్నారు. పాట ద్వారా తెలంగాణ ప్రేమైక జీవనాన్ని ఆవిష్కరించారని చెప్పారు. మాయమైపోతున్న కుటుంబ సంబంధాలను మళ్లీ గుర్తుచేశారన్నారు. మొగులయ్య మరణించినా పాట రూపంలో బతికే ఉంటారని చెప్పారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధ్కెర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. 'నీ పాటకు చెమర్చని కళ్ళు లేవు, చలించని హృదయం లేదు. నీ పాట ద్వారా తెలంగాణ ప్రేమైక జీవనాన్ని ఆవిష్కరించావ్. మాయమైపోతున్న కుటుంబ సంబంధాలను మళ్లీ గుర్తు చేసింది. మొగులన్నా.. నీ పాట తెలంగాణ బలగాన్ని మళ్లీ చాటింది. మానవీయకోణాన్ని ఆకాశమంత ఎత్తులో నిలిపింది. మొగులయ్య గారు మరణించినా పాట రూపంలో బతికే ఉంటారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలి. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధ్కెర్యాన్ని ప్రసాదించాలి' అని ట్వీట్ చేశారు.

### బీజేపీ ఎంపీలు తోయడం వల్లే కిందపడిపోయా : మల్లిఖార్జున్‌ఖర్గే

**న్యూఢల్లీ,డిసెంబర్ 19(నినాదం న్యూస్)** పార్లమెంట్ ఆవరణలో గురువారం బీజేపీ, ఇండియా కూటమి నేతల మధ్య తోపులాట జరిగింది. ఆ ఘటనలో బీజేపీ ఎంపీలు గాయపడ్డ విష యం తెలిసిందే. అయితే బీజేపీ ఎంపీలు నెట్టివేయడం వల్ల.. తాను కూడా కింద కూలి నట్లు కాంగ్రెస్ ఎంపీ, రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లిఖార్జున్ ఖర్గే ఆరోపించారు. ఆయన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. బీజేపీ ఎంపీలు మకర ద్వారం వద్ద తనపై భౌతిక దాడి చేసినట్లు ఆరోపించారు. మోకాళ్లకు గాయ మైనట్లు పేర్కొన్నారు. ఆ ఘటన పట్ల దర్యాప్తు చేపట్టాలని ఆయన స్పీకర్‌ను కోరారు.

## క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలి

- **మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్**



**హైదరాబాద్,డిసెంబర్19 (నినాదం న్యూస్):** కేంద్ర క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయాలన్నారు. రాజ్యాంగ నిర్మాతను భాజపా అవమానిస్తే భారాస ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. అంబేద్కర్‌పై భాజపా వైఖరిని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చెప్పాలని డిమాండ్ చేశారు. అదానీ వ్యవహారంలో భారాస వైఖరి ఏంటని ప్రశ్నించారు. అంతకుముందు అసెంబ్లీ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై అట్రాసిటీ కేసు బుక్ చేయాలని అన్నారు. అంబేద్కర్‌పై బీజేపీ స్టాండ్ ఎంటో అమిత్ షా బయట పెట్టారని చెప్పారు. అసెంబ్లీ విరీడియా పాయింట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. అమిత్ షా వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించాలన్నారు. స్వాతంత్య ఉద్యమంలో బీజేపీ పాత్రనే లేదని స్పష్టం చేశారు. స్వాతంత్య పోరాటం చేస్తుంటే బీజేపీ నేతలు బ్రిటిష్ వారికి తాబేదార్లుగా పని చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నానని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలు దేశ ప్రజల గుండెలను గాయపరిచిందని చెప్పారు.

## బీజేపీకి రాజ్యాంగం పట్ల నమ్మకం లేదు

- **అమిత్ షా వ్యాఖ్యలు దారుణం : ఎంపి చామల**



**న్యూఢల్లీ, డిసెంబర్19 (నినాదం న్యూస్):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల అమర్యాదగా మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా పార్లమెంట్ ఎదుట కాంగ్రెస్ ఎంపీలు ఆందోళనకు దిగారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలి, రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢల్లీలో కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విరీడియాతో మాట్లాడుతూ... రాజ్యసభలో అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల చేసిన వ్యాఖ్యలను చూస్తుంటే వారికి రాజ్యాంగం పట్ల నమ్మకం, గౌరవం లేదని అర్ధమవుతుందని తెలిపారు. మొన్నటి రోజు రాజ్యసభలో అమిత్ షా మాట్లాడిన మాటలను తాను మాట్లాడలేదు ఎవరో ఎడిట్ చేశారని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అమిత్ షా చేసిన తప్పును కప్పి పుచ్చుకొని దేశ ప్రజలను బీజేపీ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. అంబేద్కర్ పట్ల ఆమర్యాదగా మాట్లాడి బీజేపీ నాయకుల మనసులో ఏముందో వెలిబుచ్చారని అన్నారు. బీజేపీ నేతలకు త్రివర్ణ పతాకం పట్ల కూడా భక్తి లేదని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ప్రతి దానికీ అంబేద్కర్ పేరు ప్రస్తావించడం కాంగ్రెస్‌కు ఫ్యాషన్‌గా మారిందని.. ఆయన పేరు కాకుండా దేవుడిని స్మరించుకుంటే ఏడు జన్మలు స్వర్గం లభిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను ప్రధాని నరేంద్రమోదీ గట్టిగా సమర్ధించారు. అంబేద్కర్ చరిత్రను తుడిచిపెట్టేందుకు ఆ పార్టీ పన్నని కుట్ర లేదని విమర్శించారు. బాబాసాహెబ్‌ను అవమానించిన ఆ పార్టీ చరిత్రను, వాస్తవాల చిట్టాను షా రాజ్యసభలో బయటపెట్టారని.. అది చూసి కాంగ్రెస్ నేతలు బిత్తరపోయారని అన్నారు. అందుకే అంబేద్కర్‌ను ఆయన అవమానించారని, కేబినెట్ నుంచి బహిష్కరించాలంటూ కొత్త నాటకాలు మొదలుపెట్టారని మండిపడ్డారు.

## ఈ రేస్ వ్యవహారంపై శాసనసభలో చర్చ పెట్టాలి

- **ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిరూపించుకోవాలి**
- **ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే చర్చ జరపండి**
- **చర్చ జరిగితే అన్ని విషయాలు క్షుణ్ణంగా వివరిస్తా**
- **ఏసీబీ కేసు నమోదుపై కేటీఆర్ స్పందన**
- **విచారణ పేరిట ప్రభుత్వం అక్రమ కేసులు**
- **రాష్ట్ర ఇమేజ్ కోసం ప్రయత్నిస్తే అక్రమ కేసులు**
- **ప్రభుత్వంపై హరీష్ రావు ఆగ్రహం**



**హైదరాబాద్, డిసెంబర్19 (నినాదం న్యూస్):** ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో ఏసీబీ తనపై కేసు నమోదు చేయడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ వ్యవహారంపై శాసనసభలో చర్చ పెట్టాలని అన్నారు. సమాధానం చెప్పేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు సవాల్ విసిరారు. 'నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, ధైర్యం, ప్రజలకు వాస్తవాలు తెలియాలని ఉంటే ఫార్ములా ఈ రేస్ వ్యవహారంపై అసెంబ్లీలో చర్చ పెట్టాలి. ఫార్ములా ఈ రేస్‌లో కుంభకోణం జరిగిందని అంటున్నారు. చర్చ జరిగితే అన్ని విషయాలు క్షుణ్ణంగా వివరిస్తా.' అని కేటీఆర్ స్పష్టం చేశారు. మరోవైపు, మాజీ మంత్రి హరీష్ రావు ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని శాసనసభలో ప్రస్తావిస్తూ.. 'మేము ఏదైనా ప్రశ్నిస్తే మమ్మల్ని దబాయించి విచారణ పేరిట రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోంది. ఇదే కదా మీరు చేసేది. రాష్ట్ర ఇమేజ్ కోసం ప్రయత్నిస్తే కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టారు.' అని మండిపడ్డారు. అటు, ఈ అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సైతం స్పందించారు. రాజకీయంగా ఎదుర్కోలేక బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం బనాయిస్తోన్న అక్రమ కేసుల డ్రామాను తెలంగాణ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని అన్నారు. కేటీఆర్‌పై అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం రాజకీయ అమాయకత్వమే తప్ప మరొకటి కాదని కవిత పేర్కొన్నారు.

# మినీ స్టేడియం మంజూరుకు కృషి

- లైబ్రరీలను సెంట్రల్ లైబ్రరీగా మారుస్తా
- వేములవాడ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, డిసెంబర్ 19(నినాదం న్యూస్) :** దక్షిణ కాశిగా పేరుగాంచిన వేములవాడ లో మినీ స్టేడియం కావాలని డిమాండ్ ఉందని స్టేడియం మంజూరు కు కృషి చేస్తానని కరీంనగర్ –ఆదిలాబాద్ –నిజామాబాద్ –మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం వేములవాడ పట్టణంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అంతకుముందు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి పట్టణంలోని తెలంగాణ తల్లికి పూల మాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని లైబ్రరీ ని బలోపేతం చేస్తూ సెంట్రల్ లైబ్రరీగా మార్చుతానని వెల్లడించారు.. నిరుద్యోగ యువత కు ఉద్యోగ రూపకల్పనలో ముందుంటానని ప్రతి మనిషికి చదువుతోపాటు – క్రీడల పట్ల కూడా ఆసక్తి ఉన్నట్లయితే యువత ప్రయోజకులవుతారని పేర్కొన్నారు.ఉమ్మడి 4 జిల్లాల పరిధిలో గత 100 రోజుల నుండి పర్యటించానని.. వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో 80% ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటి భర్తీకి కృషి చేస్తానని అన్నారు... కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని అన్నారు.. ప్రతి మండల కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు బాసటగా నిలుస్తానని పేర్కొన్నారు... ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగాలు రాకపోవచ్చు నిరుద్యోగ యువత కోసం ఉపాధి అవకాశాలు కల్పిస్తానని వెల్లడించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలో ఉద్యోగాలు కల్పించిందని గుర్తు చేశారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్నట్టు వెల్లడించారు. బీఈడీ డిఈడ్ యువతీ యువకులకు తన సొంత నిధులతో నిపుణులైన అధ్యాపకులచే టెట్ కోచింగ్ అందిస్తున్నట్టు వెల్లడించారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఓటర్ నమోదు ప్రక్రియలో ముందున్నయువత.. ఓటింగ్ శాతం పెంచే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కేశిపెద్ది శ్రీధర్ రాజు, దొగ్గలి శ్రీధర్, పరుశురాం, జితేందర్ రెడ్డి, శ్యాంసుందర్ , వి సతీష్ కుమార్, బాలచందర్, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ ఉప కులాల జనాభా దామాషా
## ప్రకారం రిజర్వేషన్లు ప్రకటించాలి

- సమత సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్




**చేవెళ్ల డిసెంబర్ 19 (నినాదం న్యూస్):** ఎస్సీ ఉప కులాల జనాభా దామాషా రిజర్వేషన్లు ప్రకటించాలని సమత సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కులగననగా చేపట్టి జనాభా తమాషా ప్రకారం, ఎస్సి లో ఉండే ఉపకులాలను గుర్తించి జనాభా దామాషా ప్రకారం వర్గీకరణను అమలు చేయాలని అన్నారు.ఎస్సీ వర్గీకరణను అమలు చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి అనుకూలంగా ఉండడంతో మాల సంఘాల నాయకులు గురువారం లక్ష మందితో అసెంబ్లీ ముట్టడి పిలుపునివ్వడంతో చేవెళ్ల లో పోలీసులు మాల సంఘాల నాయకులను గురువారం ఉదయం 5గంటలకు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణను జనాభా దమషా ప్రకారం లెక్కలు తీసి రాజ్యాంగబద్ధంగా పార్లమెంట్లో చట్టం చేసి వర్గీకరణ చేయాలనికోరారు.ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు కేవలం సూచనలు మాత్రమే ఇచ్చిందని తీర్పు ఇవ్వలేదన్నారు.ఈ కార్యక్రమంలో ఏర్పుల మల్లేష్, మచన్ పల్లి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌పై కేసు రాజకీయ కక్ష సాధింపే

- కాంగ్రెస్ సర్కారు దుశ్చర్యలను సహించేది లేదు
- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి




**జమ్మికుంట, డిసెంబర్ 19 (నినాదం న్యూస్)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన కేసు పూర్తిగా అక్రమమని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఫార్ములా%-%ఈ కార్ రేసింగ్ అవకతవకల పేరుతో కేటీఆర్‌పై పెట్టిన కేసు రాజకీయ కక్ష సాధింపులో భాగమని ఆయన ఆరోపించారు. "కేటీఆర్‌ను కేసులతో వేధిస్తే బీఆర్ఎస్ శ్రేణుల స్ఫూర్తి దెబ్బ తింటుందని భావిస్తే అది రేవంత్ రెడ్డి సర్కారు భ్రమ మాత్రమే అని కౌశిక్ రెడ్డి అన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న కేటీఆర్ లాంటి నేతలపై తప్పుడు ఆరోపణలు పెట్టడం కాంగ్రెస్ దుర్మార్గ పాలనకు ఉదాహరణ," అని పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజల సమస్యలపై పోరాడుతున్నందుకే కేసులు కేటీఆర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ఇమేజ్ పెంచేందుకు ఆయన చేస్తున్న కృషికి ప్రజల మద్దతు పెరుగుతుండటమే కాంగ్రెస్ ప్రభుత్వానికి భయాన్ని కలిగించిందని కౌశిక్ రెడ్డి అన్నారు. "రేవంత్ సర్కారు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా, రాజకీయ కక్ష సాధింపుతో వేధింపులకు పాల్పడుతోంది. తప్పుడు కేసులతో కేటీఆర్‌ను భయపెట్టే ప్రయత్నం చేయడం కాంగ్రెస్ ఆగడాలను బహిర్గతం చేస్తోంది," అని వ్యాఖ్యానించారు.

**కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనను అడ్డుకుంటాం**

కేటీఆర్ పై పెట్టిన తప్పుడు కేసులను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. "రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుడు చర్యలకు దిగితే, బీఆర్ఎస్ శ్రేణులు ఎదుర్కొంటాయి. కేటీఆర్ లాంటి నేతలపై తప్పుడు కేసులు పెడితే ప్రజా సమస్యలపై పోరాటం ఇంకా ఉధృతంగా సాగుతుందని ఆయన స్పష్టం చేశారు. రైతుల నుండి యువత వరకుమద్దతు ఆయనకు ఉంటుందని కౌశిక్ రెడ్డి వెల్లడించారు. "రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేటీఆర్ పై కేసు పెట్టడం దుర్మార్గం. నిజాలను వెలుగులోకి తీసుకొచ్చి, కాంగ్రెస్ కుట్రలను పటాపంచలు చేయడం బీఆర్ఎస్ నాయకుల కర్తవ్యం," అని అన్నారు.

**నిరంకుశ పాలనపై గట్టిగా పోరాటం**

కేటీఆర్ పై పెట్టిన తప్పుడు కేసు రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్యాన్ని కించపరిచే చర్య అని అభివర్ణించిన కౌశిక్ రెడ్డి, రేవంత్ సర్కారు విధానాలను ఎదుర్కొనేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

**సమావేశం కోసం పిలుపు**

"రాష్ట్ర ప్రజలందరూ కాంగ్రెస్ ఆగడాలను గమనించి, దీనికి తీవ్రంగా ప్రతిఘటించాలి. కేటీఆర్ పై పెట్టిన అక్రమ కేసును తక్షణం ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తున్నాం," అని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన ప్రకటనలో పేర్కొన్నారు.

# చేంజ్ మేకర్స్ కన్క్లేవ్ ఎంపికైన కొత్తపల్లి మున్సిపాలిటీ




**కరీంనగర్, డిసెంబర్ 19(నినాదం న్యూస్) :** చేంజ్ మేకర్స్ కన్క్లేవ్ కు ఎంపికైన కొత్తపల్లి మున్సిపాలిటీ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రమేష్ 2021 నుండి 2024 వరకు స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాలు, స్వచ్ఛ సర్వేక్షన్ లో మెరుగైన ప్రదర్శన, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా స్వచ్ కార్యక్రమాలు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన మున్సిపాలిటీలకు మొహువా సంయుక్తగా డిసెంబర్ 19 న సిల్వర్ హెూక్ హాల్ లో ఏర్పాటు చేసిన చేంజ్ మేకర్స్ కన్క్లేవ్ కు ఎంపికైన కొత్తపల్లి మున్సిపాలిటీ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రమేష్ 2021 నుండి 2024 వరకు స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాలు, స్వచ్ఛ సర్వేక్షన్ లో మెరుగైన ప్రదర్శన, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా స్వచ్ కార్యక్రమాలు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన మున్సిపాలిటీలకు సంయుక్తంగా ఢిల్లీలో డిసెంబర్ 19 న సిల్వర్ హెూక్ హాల్ లో ఏర్పాటు చేసిన చేంజ్ మేకర్స్ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ మిషన్ జాయింట్ సెక్రెటరీ, నేషనల్ మిషన్ డైరెక్టర్ డా.రూపామిశ్రా చేతుల మీదుగా కొత్తపల్లి మున్సిపాలిటీ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ కి అవార్డు అందుకున్నారు, కొత్తపల్లి పురపాలక సంఘం చైర్మన్ రుద్ర రాజు మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ వార్డ్ కౌన్సిలర్స్ తెలిపారు. ఈ అవార్డులు భారతదేశంలోని 100 మున్సిపాలిటీలకు రావడం జరిగిందని, పట్టణానికి గతంలో జాతీయస్థాయి స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు, రెండు సార్లు, రాష్ట్ర స్థాయి లో కూడ అవార్డ్స్ రావడం జరిగింది. కొత్తపల్లి పట్టణ ప్రజల భాగస్వామ్యంతోని ఈ అవార్డులు రావడం జరిగింది. ఇకపైన కూడా పట్టణ ప్రజలందరూ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ పాటించి పట్టణానికి శుభ్రముగా ఉంచుకొని మరిన్ని అవార్డులు వచ్చేలా తమ వంతు సహకారం అందించాలని కొత్తపల్లి పురపాలక సంఘం చైర్మన్ తెలియజేయడం జరిగింది. అలాగే ఈ అవార్డు కు ఎంపికైన ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రమేష్ గారికి కొత్తపల్లి పట్టణ ప్రజలు మున్సిపాలిటీ తరుపున అభినందనలు తెలియజేశారు. స్వచ్ఛ భారత్ మిషన్ జాయింట్ సెక్రెటరీ నేషనల్ మిషన్ డైరెక్టర్ డా.రూపామిశ్రా చేతుల మీదుగా కొత్తపల్లి మున్సిపాలిటీ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ కి అవార్డు అందుకున్నారు, కొత్తపల్లి పురపాలక సంఘం చైర్మన్ రుద్ర రాజు, మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్, వార్డ్ కౌన్సిలర్స్ తెలిపారు. ఈ అవార్డులు భారతదేశంలోని 100 మున్సిపాలిటీలకు రావడం జరిగిందని, పట్టణానికి గతంలో జాతీయస్థాయి స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు, రెండు సార్లు, రాష్ట్ర స్థాయి లో కూడ అవార్డ్స్ రావడం జరిగింది. కొత్తపల్లి పట్టణ ప్రజల భాగస్వామ్యంతోని ఈ అవార్డులు రావడం జరిగింది. ఇకపైన కూడా పట్టణ ప్రజలందరూ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ పాటించి పట్టణానికి శుభ్రముగా ఉంచుకొని మరిన్ని అవార్డులు వచ్చేలా తమ వంతు సహకారం అందించాలని కొత్తపల్లి పురపాలక సంఘం గౌరవ చైర్మన్ తెలియజేయడం జరిగింది. అలాగే ఈ అవార్డు కు ఎంపికైన ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రమేష్ కి కొత్తపల్లి పట్టణ ప్రజలు మున్సిపాలిటీ తరుపున అభినందనలు తెలియజేశారు.

# అంబేడ్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు

### తమకు దేవుడికన్నా ఎక్కువేనన్న పిసిసి చీఫ్

**హైదరాబాద్,డిసెంబర్19(నినాదం న్యూస్):** అంబేడ్కర్‌ను అవమానించిన కేంద్రహెూంశాఖ మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని తెలంగాణ కాంగ్రెస్ డిమాండ్ చేసింది. పార్లమెంట్ లో అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసనకు దిగారు. అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరిచారని.. ఆయన వెంటనే రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేస్తూ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అసెంబ్లీలోని గాంధీ విగ్రహం దగ్గర ఆందోళన చేశారు.మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు ఆందోళనలో పాల్గొన్నారు. అంబేడ్కర్‌పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ ఈ ధర్నా చేస్తోంది. అంబేద్కర్ తమకు దేవుడు లెక్క అని, అమిత్ షా క్షమాపణలు చెప్పాలని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాజ్యాంగ వ్యతిరేకి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అంబేడ్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నినాదాలు చేసింది.

# కిక్ బాక్సింగ్ పోటీలకు రాష్ట్రస్థాయిలో ఎన్నికైన నేతాజీ హై స్కూల్ హస్నాబాద్ విద్యార్థులు

- విద్యార్థులను అభినందించిన చైర్మన్ మల్లేష్ యాదవ్

**కొడంగల్ నినాదం :** సీఎం కప్పు పోటీలలో భాగంగా గురువారం నాడు పరిగి ఇండోర్ స్టేడియంలో జరిగిన కిక్ బాక్సింగ్ జిల్లా స్థాయి పోటీలలో రాష్ట్రస్థాయికి కొడంగల్ మండలం లోని నేతాజీ హైస్కూల్ హస్నాబాద్ విద్యార్థులు ఎంపికైనట్లు మల్లేష్ విద్యాసంస్థల చైర్మన్ మల్లేష్ యాదవ్ తెలిపారు.బాలికల విభాగంలో 32 కేజీ విభాగంలో బి.సతిక్ష ,37 కేజీ విభాగంలో కుర్సలివర్షా,బాలుర విభాగంలో -32 కేజీ విభాగంలో కే చరణ్ తేజ కే శరత్చంద్ర -42 కేజీ విభాగంలో జి శ్రీ గణేష్ ఎన్నిక కావడం జరిగింది. ఎన్నికైన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగే కిక్ బాక్సింగ్ పోటీల్లో పాల్గొంటారని వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సాయిలు తెలియజేశారు. ఎన్నికైన విద్యార్థులను డివైఎస్ ఓ హనుమంతరావు ట్రైని



కలెక్టర్ ఉమా హారతి మరియు మల్లేష్ విద్యాసంస్థల అధినేత మల్లేష్ యాదవ్ అభినందించారు.

## వజ్రోత్సవాలకు ముస్తాబవుతోన్న ప్రొఫెసర్ జయశంకర్

# తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం

- ఉపకులపతి ప్రొఫెసర్ జానయ్య



**మహేశ్వరం, డిసెంబర్ 19 ( నినాదం న్యూస్) :** వజ్రోత్సవ ఉత్సవాల కోసం రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. విశ్వవిద్యాలయ ఆడిటోరియం, స్పోర్ట్స్ కాంప్లెక్స్ లలో డిసెంబర్ 20, 21 తేదీల్లో ఈ వజ్రోత్సవ ఉత్సవాలని ఘనంగా నిర్వహించడానికి ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన విశ్వవిద్యాలయ ప్రస్థానాన్ని వివరించారు. 1955 జనవరిలో నాటి హైదరాబాద్ రాష్ట్ర తొలి వ్యవసాయ శాఖ మంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి చొరవతో గొప్ప విద్యావేత్త మరియు మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి చేతులమీదుగా 1964 లో రాజేంద్రనగర్ వద్ద వ్యవసాయ కళాశాల ప్రారంభంతో నాటి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ఈ ప్రాంతంలో అంకురార్పణ జరిగింది. ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని 1965 సంవత్సరం, మార్చి 20 వ తేదీన నాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి రాష్ట్ర రైతాంగానికి అంకితం చేశారు. తర్వాత 1966 సంవత్సరం జూన్ 23 వ తేదీన నాటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ప్రస్తుత విశ్వవిద్యాలయ పరిపాలన భవనాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలోనే 1996 లో ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, రైతు నాయకులు ఆచార్య %ఌ+% రంగా పేరుని విశ్వవిద్యాలయానికి పెట్టారు. రాష్ట్ర విభజన అనంతరం ప్రముఖ ఆర్థికవేత్త, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ పేరుతో 2014 సెప్టెంబర్ 3వ తేదీన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంగా తెలంగాణ రాష్ట్రంలో తన ప్రాధాన్యాన్ని కొనసాగించింది. ప్రస్తుతం ఈ విశ్వవిద్యాలయ పరిధిలో 11 కళాశాలలు, 12 వ్యవసాయ పాలిటెక్నిక్ లు, 3 ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానాలు, 12 వ్యవసాయ పరిశోధన స్థానాలు, 8 కృషి విజ్ఞాన కేంద్రాలు, 9 ఏరువాక కేంద్రాలున్నాయి. రైతులు, విద్యార్థులకు అపార సేవలు అందిస్తూ రాష్ట్ర, దేశ వ్యవసాయ సర్వతోముఖాభివృద్ధికి మానవ వనరుల అభివృద్ధికి వ్యవసాయ విశ్వవిద్యాలయం విశేష కృషి చేస్తుంది. విశ్వవిద్యాలయ 60 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలని డిసెంబర్ 20,21 తేదీల్లో పండుగ వాతావరణం లో నిర్వహించడానికి ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. డిసెంబర్ 20వ తేదీ ఉదయం 9 గంటలకు ఉత్సవాల ప్రారంభ సమావేశం ఉంటుంది. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. ముఖ్యఅతిథిగా పరిశ్రమలు, ఐటి, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్లు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి, తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నా రెడ్డి, నీతి ఆయోగ్ సభ్యులు, ప్రముఖ వ్యవసాయ ఆర్థికవేత్త ప్రొఫెసర్ రమేష్ చంద్ ప్రారంభ ఉపన్యాసం చేయనున్నారు. వీరితోపాటు కోదండ రెడ్డి, మాజీ వ్యవసాయశాఖ మంత్రులు, మాజీ ఉప కులపతులు, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, వివిధ అధికారులతో పాటు ఈ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొననున్నారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కులపతి మరియు గవర్నర్ గౌరవ శ్రీ జిష్ణుదేవ్ వర్మ గారు వ్యవసాయ ప్రదర్శనను ప్రారంభం చేయనున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 4000 మంది రైతులతో కిసాన్ మేళ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. డిప్యూటీ సి.ఎం బట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నా రెడ్డి హాజరవుతారు. అలాగే దీనిలో ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ వ్యవసాయ రైతు, సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎం.పి కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొంటారు.

రెండవ రోజు అయిన డిసెంబర్ 21వ తేదీన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరగనుంది. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నా రెడ్డి అధ్యక్షతన జరుగును. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, పూర్వ విద్యార్థి మర్రి శశిధర్ రెడ్డి, పూర్వ ఉపకులపతి డాక్టర్ సురవరం రఘువర్ధన్ రెడ్డి, వ్యవసాయ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి, మాజీ ఆర్థిక కార్యదర్శి వి. నాగిరెడ్డి కార్యక్రమంలో పాల్గొంటారు. వీరితోపాటు ఆసియాభివృద్ధి బ్యాంక్ లో కీలక అధికారి అయిన వ్యవసాయ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి డాక్టర్ అంచె శ్రీనివాసన్, అమెరికాలోని క్యాన్సర్ స్టేట్ యూనివర్సిటీ ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ వరప్రసాద్ ఈ సమావేశంలో వజ్రోత్సవ ప్రసంగం చేయనున్నారు. సాయంత్రం జరగనున్న ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐసిఏఆర్ డిడిజి డాక్టర్ ఆర్ సి అగర్వాల్, నార్మ్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ . శ్రీనివాసరావు, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డిలు పాల్గొని ఉత్తమ రైతులకు మరియు విద్యారంగంలో రాణించిన విద్యార్థులకు అవార్డులను బహుకరిస్తారు.



## అల్వాల్ సమస్యల పై ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తా



**అల్వాల్, డిసెంబర్ 19 (నినాదం న్యూస్) :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్ ఏడు కాలనీలుగ్రీన్ లాండ్స్ కాలనీ, గంగా అవెన్యూ, శ్రీనివాసిక కాలనీ సాన్వి ప్రైడ్ హోమ్స్ ఎం.ఈ.ఎస్ కాలనీ మరియు ఎం. హెచ్.ఆర్. కాలనీలు ఏదురు తీవ్రమైన స్టార్మ్ వాటర్ డ్రైన్ సమస్యను పరిష్కరించాలని మెట్రో రైలు ప్రాజెక్టు మల్కాజిగిరి ప్రజలు అందుబాటులో లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తూ.ప్యారడైజ్ నుండి కండ్లకోయ వరకు 22 కిలోమీటర్లుతార్నాక నుండి కీసర వరకు 20 కిలోమీటర్లుబోయిన్ పల్లి నుండి గండి మైసమ్మ వరకు 21 కిలోమీటర్లు.జె బి ఎస్ నుండి శామీర్ పేట్ వరకు 22 కిలోమీటర్ల మెట్రో రైల్ కనెక్టివిటీ ని మల్కాజిగిరి ప్రజల రవాణ సౌకర్యం కోసం అందుబాటులోకి తేవాలనిమచ్చ బొల్లారం జోన్నబండలోని 582%ఒ%583 సర్వే నెంబర్లలోని 55 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాలకు గురవుతుందని, పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితంలేదని అక్కడ 50 ఏళ్ళ నుండి నివసిస్తున్న పేద వడ్డెర కులస్తులకు న్యాయం జరిగేలా చొరవ తీసుకోవాలని ముంక్యమంత్రి కి విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందజేశారు

## అమిత్‌షాను కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించాలి



**కొడంగల్ నినాదం :** కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో కొడంగల్ తాలూకా అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈసందర్భంగా కొడంగల్ తాలూకా అంబేద్కర్ సంఘుల అధ్యక్షులు యు రమేష్ బాబు యూత్ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ ఎం కృష్ణంరాజు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య లు మాట్లాడుతూ మొన్న జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగం కల్పించిన హక్కు తోటి ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకుడుగా ఉండి కూడా ఒక ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత అయినటువంటి బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానపరిచే విధంగా మాట్లాడి నందుకు హోంమినిస్టర్ అమీషాను కేంద్రం మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అమిత్ షా గారు వెంటనే క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని కి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రావులపల్లి హనుమంతు ఉద్యమకారుడు శ్రీనివాస్ అన్నారం సాయిలు ఏర్పుల మోహన్ చిన్నయ్య వెంకటయ్య పి వెంకటయ్య జి జగన్మోహన్ కాశీనాథ్ వెంకటయ్య రాము పకీరప్ప అంజి కామ్సన్పల్లి వెంకటయ్య పాల్గొన్నారు

## విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి నింపిన పోలీస్ అధికారి



**మల్లాపూర్, డిసెంబర్ 19 (నినాదం న్యూస్):** విద్యార్థులు ప్రాథమిక దశ నుండే క్రీడల వైపు ఆకర్షితులు కావాలనే మంచి ఉద్దేశంతో మల్లాపూర్ మండలం వేంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్వర్గీయ పబ్బ నారాయణ గౌడ్ '( రిటైర్డ్ హెడ్మాస్టర్ చెన్నూరు) జ్ఞాపకార్థం కుమారుడైన మెట్ పల్లి ఎస్సై పబ్బ కిరణ్ కుమార్ 10వేల రూపాయల విలువ కలిగిన క్రీడా వస్తువులు విరాళం అందించారు. గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎస్సై కిరణ్ కుమార్ కి విద్యార్థులు, వేంపల్లి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# సీసీ కెమెరాలతో నేరాల అదుపు

- సీసీ కెమెరాలు ఏర్పాటుకు విరాళం అభినందనీయం : సీఐ భూపాల్ శ్రీధర్
- సీసీ కెమెరాల ఏర్పాటుకు 4 లక్షలు, విరాళం అందించిన డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి



**చేవెళ్ల డిసెంబర్19 (నినాదం న్యూస్) :** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని, వాటి ఏర్పాటుకు బీజేపీ యువ నాయకుడు డాక్టర్ మల్ గారి వైభవ్ రెడ్డి 4 లక్షల రూపాయలు అందజేయడం అభినందనీయమని సీఐ భూపాల్ శ్రీధర్ పేర్కొన్నారు. గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలలో సీసీ కెమెరాల కోసం బీజేపీ చేవెళ్ల యువ నాయకుడు డాక్టర్ మల్లారి వైభవ్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నంతో కలిసి 4 లక్షల రూపాయల చెక్కును చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐ భూపాల్ శ్రీధర్ మాట్లాడుతూ నేరాలు నియంత్రణలో తీసుకెళ్ల పాత్ర కీలకమని వాటి ఏర్పాటుకు ముందుకు వచ్చి నాలుగు లక్షల రూపాయలు అందజేసిన యువ నాయకులు వైభవరెడ్డికి అభినందనలు తెలియజేశారు. సీసీ కెమెరాలు నేరాలను నియంత్రించడంతోపాటు శాంతిభద్రతలను కాపాడుటలో, పరిసర ప్రాంతాల్లో అనుమాదాస్పదంగా తిరిగే వ్యక్తులను గుర్తించడంలో ఎంతగానో సిసి కెమెరాలు ఉపయోగపడతాయని అన్నారు. పట్టణాలలో గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, వెంకటరెడ్డి అనంతరెడ్డి, కృష్ణ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మచ్చేందర్ రెడ్డి, దినేష్ సత్యనారాయణ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆకుపచ్చ కండువాలతో అసెంబ్లీకి బీఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్, డిసెంబర్ 19 (నినాదం న్యూస్):** నిన్న ఆటో డ్రైవర్లకు మద్దతుగా ఖాళీ చొక్కాలతో అసెంబ్లీకి వెళ్లిన బీఆర్ఎస్ నేతలు గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆకుపచ్చ కండువాలతో అసెంబ్లీకి హాజరయ్యారు. రైతు సమస్యలపై మండలి, శాసన సభలో చర్చించాలంటూ బీఆర్ఎస్ పార్టీ వాయిదా తీర్మానం ఇచ్చింది. రాష్ట్రంలో రైతులకు పంట పెట్టుబడి సహాయం అందక, రుణమాఫీ కాక, అన్ని పంటలకు బోనస్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఈ యాసంగికి వానాకాలంతో కలిపి ఎకరాకు రూ.15 వేల చొప్పున పెట్టుబడి సహాయం అందించాలి. రూ.2 లక్షల వరకు రైతులందరికి రుణమాఫీ చేయాలని, అన్ని పంటలకు వెంటనే బోనస్ చెల్లించాలని కోరింది. ఈ నేపథ్యంలో రైతులకు మద్దతుగా శాసన మండలి సభ్యులు, ఎమ్మెల్యేలు ఆకుపచ్చ కండువాలతో సమావేశాలకు హాజరయ్యారు. కాగా, బీఆర్ఎస్ నేతలు రోజుకో సమస్యతో శాసనసభకు వస్తున్నారు.

# అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా

## బ్లూ దుస్తులతో కాంగ్రెస్ నాయకుల నిరసన

**న్యూఢల్లీ, డిసెంబర్ 19 (నినాదం న్యూస్):** రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం ఇండియా కూటమి నేతలు పార్లమెంట్ ఆవరణలో నిరసన చేపట్టారు. అంబేద్కర్‌తో లింకు ఉన్న బ్లూ రంగు దుస్తుల్లో ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంట్‌కు వచ్చారు. రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు.. బ్లూ రంగు దుస్తులను వేసుకున్నారు. అమిత్ షా రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాతను అవమానించినట్లు ఇండియా కూటమి ఎంపీలు ఆరోపించారు. అంబేద్కర్ ఫోటోలతో ఎంపీలు.. అంబేద్కర్ విగ్రహం నుంచి పార్లమెంట్ ప్రధాన ఎంట్రీ గేటు వరకు ర్యాలీ తీశారు. అంబేద్కర్ పేరును పదేపదే ఉచ్చరించడం ఫ్యాషన్ అయిపోయినట్లు రెండు రోజుల క్రితం రాజ్యసభ ప్రసంగంలో అమిత్ షా వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ ఇండియా కూటమి నేతలు ఆందోళన చేపట్టారు.

# భూ భారతి చట్టం ప్రకటనపై బీఆర్ఎస్ నోటీసులు

**హైదరాబాద్, డిసెంబర్19 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి పేరుతో కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకువస్తున్నది. ఈ నేపథ్యంలో భూ భారతి చట్టంపై వివిధ పత్రికల్లో ఫుల్ పేజీ ప్రకటనలు గుప్పించింది. దీనిపై బీఆర్ఎస్ పార్టీ సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇచ్చింది. శాసనసభ హక్కులను రక్షించాలని స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ శాసనసభా పక్షం కోరింది. డిసెంబర్ 19న (గురువారం) దినపత్రికల్లో చట్టానికి సంబంధించి ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చిందని, ఆమోదం పొందని బిల్లును చట్టంగా ప్రకటించడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో భారీ ప్రకటనల ద్వారా ప్రజలను ప్రభుత్వం తప్పుదోవ పట్టించిందని పేర్కొంది. శాసనసభలో చర్చ దశలో ఉన్న బిల్లును చట్టం గా పేర్కొనడంతో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 245 ప్రకారం సభా హక్కులకు హాని జరిగిందని తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త రెవెన్యూ చట్టం 'భూ భారతి'తో రెవెన్యూ రికార్డుల నిర్వహణలో అనేక మార్పులు జరగనున్నాయి. రాష్ట్రంలోని ప్రతి భూ కమతానికి ఆధార్ తరహాలో 'భూదార్' నంబర్‌ను కేటాయించనున్నారు. ఇకపై భూ క్రయవిక్రయాలు జరిపే సమయంలో ముందుగా ఆ భూమిని సర్వే చేయించాల్సి ఉంటుంది. ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ జరుగుతుంది. ధరణి పోర్టల్‌లో అందుబాటులో ఉన్న 'ఇన్‌స్టెంట్ మ్యుటేషన్'ను కొ త్త చట్టంలోనూ కొనసాగించారు. క్రయవిక్రయాల సమయంలో రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక మ్యుటేషన్ కూడా పూర్తవుతుంది. కానీ, వారసత్వంగా జరిగే భూముల బదిలీ (ఫౌతీ)లో కొత్త నిబంధన తీసుకొచ్చారు. తాసిల్దార్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ జరిగినా.. మ్యుటేషన్ చేసే అధికారాన్ని మాత్రం ఆర్డీవోకు అప్పగించారు. నిర్ణీత కాలంపాటు (30 రోజులు) మ్యుటేషన్ చేయకుండా నిలిపివేస్తారు. ఆలోగా ఆ భూమి పై ఎలాంటి ఫిర్యాదులు రాకపోతే ప్రక్రియ పూర్తి చేస్తారు. కోర్టు ద్వారా వచ్చే, ఓఆర్సీ, 38-ఈ తదితర మొత్తం 14 రకాల భూమి హకులపై మ్యుటేషన్ అధికారాలను ఆర్డీవోకు కట్టబెట్టారు. ఇప్పటివరకు ధరణి పోర్టల్‌లో మొత్తం 33 మాడ్యూళ్లు ఉండగా.. భూభారతిలో వాటిని 6కు తగ్గించనున్నారు. భూమి పట్టాలో కేవలం రైతు పేరు మాత్రమే ఉండగా.. ఇకపై అనుభ^వదారు కాలమ్ సహా మొత్తం 11 కాలమ్‌లు ఉంటాయి. పార్ట్-బీ కేసులు పరిష్కారమైనవారి వివరాలను భూ రికార్డుల్లో ఎక్కించి, పాస్ బుక్ ఇచ్చేలా మార్పులు చేశారు. తాసిల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్లకు అధికారం ఇచ్చారు. సాదాబైనామాల క్రమబద్ధీకరణ చేస్తామని ప్రభుత్వం తెలిపింది. గ్రామ కంఠం, ఆబాదీలకు హకుల రికార్డును రూపొంది స్తుంది. 2014 వరకు సబ్ రిజిస్ట్రార్ల వద్ద రికార్డుల్లో ఉన్న 'ప్రభుత్వ భూముల' వివరాలను ప్రస్తుతం ధరణిలో ఉన్న డాటాతో సరిపోల్చును న్నట్టు ప్రభుత్వం చెప్తున్నది. ఆయా సర్వే నంబర్లలోని భూములన్నింటినీ ప్రభుత్వ భూములుగా పరిగణించి నిషేధిత జాబితాలో చేర్చుతామని తెలిపింది. దీంతో 2014కు ముందు పొరపాటున ప్రభుత్వ భూమిగా నమోదై.. 2014 తర్వాత వివాదం ముగిసి, పట్టాభూమిగా మారిన భూములన్నీ ఇప్పుడు మళ్లీ నిషేధిత జాబితాలోకి చేరనున్నాయి. కొత్త రెవెన్యూ చట్టానికి సంబంధించిన నియమ నిబంధనలను 3 నెలల్లో తీసుకురానున్నారు.

# పెద్దపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థిని కరిచిన పాము

**జగిత్యాల,డిసెంబర్ 19 (నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో మరో విద్యార్థి పాము కాటుకు గురయ్యాడు. గురువారం ఉదయం ఎనిమిదో తరగతి చదువుతున్న యశ్వంత్ అనే విద్యార్థిని పాము కాటేసింది. దీంతో స్కూల్ ప్రిన్సిపల్ అతడిని కోరుట్ల దవాఖానకు తరలించారు. బుధవారం ఇదే స్కూల్‌లో ఓంకార్ అఖిల్ అనే విద్యార్థిని పాము కరిచిన విషయం తెలిసిందే. యశ్వంత్ ఉదయం నిద్రలేచేసరికి కాలుకు గాయమై ఉంది. దురదలు రావడంతో విషయాన్ని ప్రిన్సిపల్‌కు చెప్పాడు. దీంతో యశ్వంత్‌ను కోరుట్ల పట్టణంలోని దవాఖానకు తరలించారు. అక్కడ టెస్టులు చేయగా పాము కాటేసినట్లు తేలింది. ప్రస్తుతం అతనికి చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే ఈ గురుకుల పాఠశాలలో పాములు ఆరుగురిని కాటేశాయి. వారిలో ఇద్దరు మృతి చెందారు. వరుస పాము కాటు ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు.

# రైతు సమస్యలపై వాయిదా తీర్మానం

**హైదరాబాద్,డిసెంబర్ 19 (నినాదం న్యూస్):** అసెంబ్లీ సమావేశాలు ఐదో రోజుకు చేరుకున్నాయి. అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ మొదటి రోజు నుంచి పోరాడుతున్నది. ఇందులో భాగంగా రైతు సమస్యలపై వాయిదా తీర్మానం ఇచ్చింది. పెట్టుబడి సాయంతోపాటు రూ.2 లక్షల వరకు ప్రతి రైతుకు రుణ మాఫీ చేయడంతోపాటు.. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేసింది.రాష్ట్రంలో రైతులకు పంట పెట్టుబడి సహాయం అందక, రుణమాఫీ కాక, అన్ని పంటలకు బోనస్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఈ యాసంగికి వానాకాలంతో కలిపి ఎకరాకు రూ.15 వేల చొప్పున పెటుబడి సహాయం అందించాలి. రూ.2 లక్షల వరకు అందరు రైతులకు రుణమాఫీ చేయాలని, అన్ని పంటలకు వెంటనే బోనస్ చెల్లించాలని కోరుతూ.. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని ప్రతిపాదించింది.

# రాహుల్‌గాంధీపై కేసుకు నమోదు చేయనున్న బీజేపీ

**న్యూఢల్లీ,డిసెంబర్ 19 (నినాదం న్యూస్):** పార్లమెంట్‌లో బీజేపీ, ఇండియా కూటమి నేతల మధ్య తోపులాట జరిగిన విషయం తెలిసిందే. ఆ ఘటన లో ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఇవాళ ఇండియా కూటమి పార్లమెంట్ ఆవరణలో ప్రొటెస్ట్ నిర్వహించింది. ఆ సందర్భంలో రెండు వర్గాల మధ్య ఘర్షణాత్మక సంఘటనలు జరిగాయి. బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్ గాయపడ్డారు. మరో వైపు గాయపడ్డ బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్‌లతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లడారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో ఆ ఇద్దరూ చికిత్స పొందుతున్నారు. పార్లమెంట్‌లో వార్ సీన్ క్రియేట్ అయ్యింది. ఇండియా కూటమి, బీజేపీ ఎంపీల మధ్య తోపులాట జరిగింది. రాహుల్ గాంధీ నెట్టేస్తే, ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడ్డారు. ప్రస్తుతం ప్రతాప్ సారంగీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అంబేద్కర్ అంశంపై ఇవాళ పార్లమెంట్ ఆవరణలో ఇరు వర్గాలు నిరసన చేపట్టాయి. ఆ సమయంలో ఈ ఘటన జరిగింది. రాహుల్ గాంధీ తోసేస్తే.. గాయపడ్డ బీజేపీ ఎంపీలు పార్లమెంట్‌లో గందరగోళం నెలకొన్నది. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ.. గురువారం పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ ఎంపీలు నిరసన చేపట్టారు. అయితే కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తూ.. బీజేపీ ఎంపీలు ఆందోళన చేపట్టారు. పార్లమెంట్‌లోని మకర ద్వారం వద్ద .. ఇండియా కూటమి, బీజేపీ ఎంపీలు ఎదురుపడ్డారు. దీంతో అక్కడ తోపులాట జరిగింది. ఆ ఘర్షణలో బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, గాయపడ్డారు.

# విద్యార్థికి గాయాల ఘటనలో : ప్రిన్సిపాల్ సస్పెన్షన్

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 19 (నినాదం న్యూస్):** రాగిజావ పడి విద్యార్థికి తీవ్ర గాయాలయిన ఘటనలో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్‌ను యాదాద్రి, భువనగిరి జిల్లా కలెక్టర్ గురువారం సస్పెన్షన్ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు అతడిపై చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని సంస్థనారాయణపూర్ సర్వేల్ గురుకుల పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న నల్లగొండ జిల్లా గట్టుప్పల్ గ్రామానికి చెందిన శివరాత్రి సామెల్ బుధవారం రోజు ప్రిన్సిపాల్ ఆదేశాల మేరకు తొటి విద్యార్థులకు సర్వ్ చేస్తుండగా రాగి జావ జారీపడి కాళ్ల మీద పడి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో మరో విద్యార్థి మదన్, వంట మనిషి బోయ ఇందిరకు గాయాలయ్యాయి. సర్వేల్ గురుకులంలో 650 మంది చదువుతుండగా కేవలం ఆరుగురు వంట మనుషులు మాత్రమే ఉన్నారు. ఇంతమందికి సర్వ్ చేయడంప్రిన్సిపాల్ ప్రతి రోజూ విద్యార్థులతోనే పనిచేయిస్తున్నారు. విద్యార్థికి గాయాల్కెన విషయం తెలియడం తో మిగిలిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనతో పాఠశా లకు చేరుకున్నారు. మెనూలో లేని రాగి జావను వడ్డించడం చూస్తే గురుకుల పాఠశా లలో రోజూ మెనూ పాటించడం లేదని తెలుస్తున్నది. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు నింక్షంగా వ్యవహరిస్తున్నారని, చదువులు కూడా సరిగ్గా చెప్ప డం లేదని, రోజూ ఎనిమిదో తరగతి విద్యార్థులతో డైనింగ్ హాల్‌లో పనులు చేయిస్తున్నారని పలువురు విద్యార్థులు ఆరోపించారు.

# సినిమా రాజకీయం.. ఏం జరుగుతోంది?

తెలుగు ప్రజలు సినిమాని విపరీతంగా ప్రేమిస్తారు. హీరోలను ఆరాధిస్తారు. ఒకప్పుడు దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమకు మద్రాస్ కేంద్రంగా ఉండేది. కేవలం సినీ తారలను చూసేందుకే తెలుగు టూరిస్టులు మద్రాసు వెళ్లేవారు. ఎన్‌టి రామారావు, నాగేశ్వరరావు, కృష్ణ, శోభన్ బాబు వంటి అగ్రనటులు ..వాణిశ్రీ, జయసుధ, జయప్రద,శ్రీదేవి, అంతకు ముందు తరంలో సావిత్రి, జమున, క్రుష్ణ కుమారి వంటి తారలను చూడకుండా వచ్చేవారు కాదు. ప్రతి రోజు ఉదయం నిర్ణీత సమయంలో తారలు తమ బాల్కనీ నుండి అభిమానులకు దర్శనం ఇస్తుండేవారు. కాసేపు వారితో ముచ్చటించేవారు. మొదటి నుంచీ సినీ ప్రేక్షకులకు నటీనటుల పట్ల ఆరాధ్య భావన ఉంది. అభిమాన సంఘాల హడావుడి సంగతి సరేసరి. అయితే అప్పట్లో నిర్మాత దర్శకులు సామాజిక స్పృహ, సామాజి బాధ్యతతో సమకాలీన అంశాలు ఇతివృత్తంగా సినిమాలు తీసేవారు. అలాగు ఇంటిల్లిపాది చూడదగిన కుటుంబ కథా చిత్రాలు, కామెడీ మూవీస్ ఎక్కువగా వచ్చేవి. హీరోలు కూడా అలాంటి కథలకు ప్రాధాన్యం ఇచ్చేవారు. అయితే ఇప్పుడు అది లోపించింది. నటులుగా తమకు సమాజంపై బాధ్యత ఉంటుందని భావించే సినీతరం తగ్గిపోయింది. తప్పు పనులు చేయకూడదు, చేస్తే వాటి ప్రభావం తమ వ్యక్తిత్వంపై, సినీప్రస్థానంపై పడుతుందనే ఆలోచన, భయం ఇప్పటి సినిమావాళ్లలో తక్కువగా ఉంది.సినిమాల్లో వ్యాపారధోరణి పెరిగి ప్రేక్షకులు, అభిమానులను సినిమా విజయానికి, రాబడికి వాడుకోవటం జరుగుతోంది. నేటి సినిమావాళ్లు ప్రజలకు ఇచ్చేదేవిరీ లేకున్నా, జనం సొమ్ముతో బ్జడెట్‌ను ఎలా రాబట్టుకోవాలో అనే ఆలోచనే వారికి ప్రధానమైంది. ఇలా క్రమంగా పాత విలువలకు దూరమవుతూ సినీజీవులు రకరకాల సమస్యలను సృష్టిస్తున్న ఉదంతాలు ఈ మధ్య వరుస కడుతున్నాయి. తెలంగాణలో ప్రభుత్వం మారిన తర్వాత ఉత్పన్నమైన కొన్ని సంఘటనలు రాజకీయ దుమారాన్నికూడా రేపాయి. సాధారణంగా రాజకీయ పార్టీలు సినిమా వాళ్లతో మంచి సంబంధాలనే నెరుపుతుంటాయి. ఎన్నికల ప్రచారానికి వాడుకోవచ్చని మర్యాద ఇస్తుంటారు. అయితే ఈ మధ్య లోబ్జడెట్ సినిమాలు పెరిగి పెద్దనటుల సినిమాలు తగ్గిపోతున్నాయి. పాన్ ఇండియా సినిమాలపై పెట్టిన డబ్బు కోసం యువతను ఆకర్షించే పనిలోపడి పరిశ్రమ కుటుంబ ప్రేక్షకులకు దూరమవుతోంది. దీనివల్ల సినిమావాళ్లపై రాజకీయ పార్టీలకు గురి కూడా తగ్గిపోతోంది. వారిని ప్రత్యేకంగా చూడాలనే అవసరం కూడా ఇప్పుడు కానరావడం లేదు. దీనికి కారణం సినిమావాళ్ల తీరే ప్రధానమని చెప్పవచ్చు. తమ హీరోలను ఏమైనా అంటే ఊరుకొనేది లేదు అనే వీరాభిమాన ప్రేక్షకులు కూడా కరువవుతున్నారు. ఈ మధ్య హీరో నాగార్జున ఫంక్షన్ హాల్‌ను హైడ్రా యంత్రాలు నిట్టనిలువునా కూల్చేసినా అడిగేనాథుడే లేకుండాపోయాడు. తప్పు ఆయనదా కాదా అనే విషయం పక్కనపెడితే ప్రముఖ హీరోగా పేరు, గుర్తింపు ఉన్నా ఆయన్ని తాకడానికి ప్రభుత్వం వెనుకాడలేదు. పైగా హైదరాబాద్ చెరువుల పరిరక్షణకు బయలుదేరిన ఆ ప్రభుత్వ సంస్థ ఏకంగా నాగార్జున షెడ్ల నేలమట్టంతోనే తన పనికి శ్రీకారం చుట్టింది. చెరువు ఒడ్డుపై 2010లో నిర్మించిన ఈ కట్టడం కోర్టు స్టేపై కొనసాగి 14 ఏళ్ల తర్వాత ఆగస్టు 24 న కూల్చివేతకు గురైంది. ఈ చర్యతో సినిమావాళ్లంటే గొప్పేవిరీ కాదని ప్రభుత్వం చేతల ద్వారా రుజువు చేసింది. మామూలు మనుషులకు, సినిమావాళ్లకు తేడా ఏమి లేదని మొత్తం సినీ పరిశ్రమకే రేవంత్ సర్కారు షాకిచ్చింది. దెబ్బ విరీద దెబ్బగా నాగార్జున కుటుంబాన్ని మంత్రి కొండా సురేఖ వార్తల్లోకి లాగారు. నాగార్జున కొడుకు విడాకుల విషయంలో కెటిఆర్ ప్రమేయం ఉందంటూ ఆవిడ సినీరంగానికి, రాజకీయాలకు కొత్త ముడివేశారు.సినీ పరిశ్రమ యావత్తు మంత్రి మాటల పట్ల మూకుమ్మడిగా తీవ్ర అభ్యంతరం తెలపగా చిన్న మాటతో ఆమె కథ ముగించారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగిందని కెటిఆర్ కోర్టుకు వెళ్లారు. కానీ నాగార్జున పరివారం మాత్రం ఇది ఇంతటితో ఆగితే చాలనుకున్నారు. ప్రభుత్వంలో ఉన్న ఒక మహిళా మంత్రితో యుద్ధానికి దిగితే మరింత చిక్కుల పాలవడమే అని వారు అనుకున్నారేమో. ఇలా ఘనమైన అక్కినేని వారసత్వం తల దించుకోక తప్పలేదు. నటుడు మోహన్ బాబు ఇటీవల ఒక టివి ఛానల్ రిపోర్టర్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే కదా. 2007లో ఆయనకు పద్మశ్రీ అవార్డు వచ్చింది. 1995 -2000 మధ్య కాలంలో రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. 1993 నుండి ఓ విద్యాసంస్థను నడుపుతున్నారు.అలాంటి వ్యక్తి విలువలన్నీ మరచి తీవ్ర ఆవేశంతో ఛానల్ మైకును లాక్కొని విలేకరి తలపై తీవ్రంగా కొట్టిన దృశ్యాలు అందరు చూశారు. 72 ఏళ్ల వయసులో సహనం, సంయమనాన్ని మరిచిన ఆయన ఈ దుశ్చర్యతో తీవ్ర విమర్శను ఎదుర్కోక తప్పలేదు. విలేకరులు రోడడెక్కి ఆందోళన చేశారు. కోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించింది. 'మోహన్ బాబు పరారీ పోలీసు బృందాల గాలింపు' అని టివి స్క్రోలింగ్స్ వచ్చాయి. ఐదు రోజుల తర్వాత ఆయన దిగి వచ్చి హాస్పిటల్‌కు వెళ్లి ఆ విలేకరి ముందు పశ్చాత్తాపం ప్రకటించక తప్పలేదు. ఇక ఇప్పుడు ఫోకస్ అంతా అల్లు అర్జున్‌పై పడిరది. పుష్ప 2 ప్రీమియర్ షోకు వచ్చిన ఓ కుటుంబం తీవ్రంగా నష్టపోయింది. హీరో అల్లు అర్జున్ రాకతో ఏర్పడ్డ తొక్కిసలాటలో ఇల్లాలు చనిపోగా, ఓ బాలుడు చావు బతుకుల్లో ఉన్నాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల్లో అల్లు అర్జున్ పేరు కూడా చేర్చారు.13వ తేదీన ఆయనను పోలీసులు అరెస్టు చేసి చంచల్ గూడ జైలుకు తరలించగా అదే రోజు సాయంత్రం మధ్యంతర బెయిల్ లభించింది.14 ఉదయం విడుదల్కె ఇంటికి చేరుకున్నారు. విషాదంలో ఉన్న కుటుంబాన్ని హీరో పరామర్శించకపోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి. దీనికి తోడు ఆయన అరెస్టు, విడుదలపై సినీ పరిశ్రమ చేస్తున్న సందడి అతిగా ఉందని అంటున్నారు. అయితే రకరకాల వీడియో క్లిప్పింగ్స్‌తో నెటిజన్లు ఈ సందర్భానికి రాజకీయ రంగు పులుముతున్నారు. సినిమా కార్యక్రమంలో అల్లు అర్జున్ తెలంగాణ ముఖ్యమంత్రి పేరును మరిచిపోయి తడబడడం ఒక వీడియోలో ఉంది. ఈ అరెస్టుతో రేవంత్ బదులు తీసుకున్నాడని చెప్పుకుంటున్నారు. సినిమా పరిశ్రమలో బలమైన ఈ కుటుంబం రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌ను తికమక పెట్టినా ఆశ్చర్యం లేదు. అల్లు అర్జున్ అరెస్టు విడుదల చూస్తుంటే రాష్ట్రం లోపలేస్తే కేంద్రం విడిపించినట్లుంది. ఇదే కోణంలో విభేదాలు పెరగవచ్చు. ఈ సంఘటనల నేపథ్యంలో వ్యాపారంగా మారిన సినీ పరిశ్రమపై ప్రభుత్వం కఠినంగానే ఉండాలి. ప్రీమియర్ షోలు, మొదటి వారాల ప్రదర్శనల టికెట్ల ధరల పెంపు, భారీ ప్రమోషన్ ఫంక్షన్లకు అనుమతి లాంటి విషయాలను పునఃసవిరీక్షించాలి. పుష్ప తొక్కిసలాట తర్వాత ఇకపై స్పెషల్ షోలు, అధిక ధరలు ఉండవని మంత్రి కోమటి రెడ్డి అన్నట్లు వార్తల్లో వచ్చింది. ప్రభుత్వం దానికి కట్టుబడి ఉంటుందో లేదో చూడాలి. ఉంటే మాత్రం ప్రేక్షకుల బాధలు తీరటమే కాదు పరిశ్రమకు కూడా అది మేలే చేస్తుంది.

# ఫెడ్ దెబ్బకు భారీగా పడిపోయిన రూపాయి

**ముంబయి,డిసెంబర్19(నినాదం న్యూస్):** మరోమారు రూపాయి విలువ దారుణంవగా పడిపోయింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే 85కు చేరుకుంది. ఇంతగా పతనం కావడం ఇదే మొదటిసారి. దీంతో దిగుమతులు, విదేశాలకు వెళ్లే విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడనుంది. మన దేశ కరెన్సీ రూపాయి విలువ భారీగా క్షీణించింది. అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 85 స్థాయిని దాటింది. ఈ మార్కును దాటడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించినప్పటికీ.. 2025లో వడ్డీ రేట్ల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తామని పేర్కొనడం మన రూపాయితో పాటు, వర్ధమాన దేశాల కరెన్సీలపై ఒత్తిడి పెంచింది. ఈక్రమంలోనే బుధవారం నాటికి 84.94గా ఉన్న రూపాయి మారకం విలువ గురువారం ఉదయం 85.06 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి చేరింది. భౌగోళిక రాజకీయ పరిణామాలు, దేశీయ పరిణామాల



కారణంగా గత కొంతకాలంగా రూపాయి ఒత్తిడిని ఎదుర్కొంటోంది. దేశీయంగా వృద్ధి నెమ్మదించడం, వాణిజ్య లోటు పెరగడం, దేశీయంగా పెట్టుబడులు సన్నగిల్లడం వంటి కారణాలతో రూపాయి విలువ క్షీణించింది. అదే సమయంలో అమెరికా డాలరు మరింత బలపడడం, అక్కడ బాండ్ రాబడులు పెరగడం కూడా మరో కారణం. తాజాగా వడ్డీ రేట్ల కోత విషయంలో దూకుడు ఉండకపోవచ్చన్న ఫెడ్ చీఫ్ జెరోమ్ పావెల్ వ్యాఖ్యలు రూపాయి విలువ పతనానికి దారితీసింది. రూపా యితో పాటు కొరియన్ వోన్, మలేసియన్ రిగింట్స్, ఇండో నేషియా రూపాయి విలువలు కూడా స్వల్పంగా పతనమ య్యాయి. రూపాయి విలువ పతనమైతే ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులపై భారం పడుతుంది. ఇక్కడినుంచి నగదును డాలర్లలోకి మారిస్తే.. మరిన్ని ఎక్కువ రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది. మనం దిగుమతి చేసుకునే చమురుకు కూడా డాలర్లలోనే చెల్లింపులు చేస్తుంటాం. దీనివల్ల ఖజానాపై భారం పడుతుంది. అయితే, దేశీయ ఐటీ, ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తుంటాయి. వాటికి డాలర్లలో చెల్లింపులు జరుగుతుంటాయి. తద్వారా రూపాయి విలువ పతనంతో ఆ కంపెనీలకు లాభం చేకూరుతుంది.

## అయ్యప్ప భక్తుల బస్సు ఢీకొని.. కొత్త జంట మృతి

**పాతానమిట్టె, డిసెంబర్ 19 (నినాదం న్యూస్):** కొత్తగా పెళ్లి అయిన దంపతులు. కేరళలో జరిగిన కారు, బస్సు ప్రమాదంలో మృతిచెందారు. మురింజకల్‌లో ఆ ప్రమాదం జరిగింది. నవంబర్ 30వ తేదీన ఆ జంట పెళ్లి చేసుకున్నది. పెళ్లి అయిన 20 రోజుల్లోనే ఆ జంట ప్రాణాలు విడిచింది. వివరాల్లోకి వెళ్తే.. అను, నిఖిల్ .. రాష్ట్ర పునలూరు హైవేపై జరిగిన ప్రమాదంలో మృతిచెందారు. హానీమూన్ కోసం మలేషియాకు వెళ్లిన ఆ జంట .. తిరిగి ఇంటికి వస్తుండగా ప్రమాదం జరిగింది. ఆ జంటకు చెందిన పేరెంట్స్ కూడా ఆ ప్రమాదంలో మృతిచెందారు. బీజూ అనే వ్యక్తి కారు నడుపుతుండగా ప్రమాదం జరిగింది. ఏపీ నుంచి వచ్చిన అయ్యప్ప యాత్రికుల బస్సు ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకున్నది. పూనకావు చర్చి సమీపంలో ఉన్న శ్మశానవాటికలో ఇవాళ ఆ నలుగుర్ని ఖననం చేశారు. ఆ కొత్త జంట నవంబర్ 30న పెళ్లి చేసుకోవడానికి ముందు 8 ఏళ్ల పాటు రిలేషన్‌లో ఉన్నది. మలేషియాలో హానీమూన్ ట్రిప్ పూర్తి చేసుకున్న ఆ జంట.. బంధువుల్ని కలిసేందుకు వెళ్లి ప్రమాదానికి గురయ్యారు. ఇంటికి ఏడు కిలోమీటర్ల దూరంలో ప్రమాదం జరిగింది.

## అమిత్‌షాకు మంత్రిగా కొనసాగే హక్కు లేదు: సిపిఎం

**విజయవాడ,డిసెంబర్19(నినాదం న్యూస్):** రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా రాజ్యసభలో జరిగిన చర్చలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను కించపరిచేలా, దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ ఖండిరచింది. ఈ మేరకు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. భారత రాజ్యాంగం రూపశిల్పి అయిన డాక్టర్ అంబేద్కర్ గురించి అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేయడం గర్హనీయమన్నారు. దీనితో ఆయన మనువాద దృక్పథాన్ని బయటపెట్టారని మండిపడ్డారు. అమిత్ షాకు హెూంమంత్రిగా కొనసాగే హక్కు లేదని సిపిఐ(యం) భావిస్తున్నదని పేర్కొన్నారు. ఇటువంటి వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ప్రజాతంత్రవాదులు, మేధావులు, లౌకిక, సామాజిక వాదులు సంఘాలు నిరసనలు తెలియజేయాలని కోరారు.

## భారీ నష్టాల్లో ముగిసిన దేశీయ మార్కెట్లు

### -80వేల దిగువకు చేరిన సెన్సెక్స్

**ముంబయి,డిసెంబర్19(నినాదం న్యూస్):** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలతో మన మార్కెట్లు వరుసగా నాలుగో రోజూ నష్టాల్లో స్థిరపడ్డాయి. తాజాగా 25 బేసిస్ పాయింట్ల మేర కీలక వడ్డీ రేట్లను తగ్గించిన అమెరికా ఫెడరల్ రిజర్వ్.. వచ్చే ఏడాది మాత్రం మార్కెట్ ఆశించిన స్థాయిలో రేట్ల కోత ఉండకపోవచ్చన్న సంకేతాలు ఇవ్వడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీంతో రోజంతా సూచీలు నష్టాల్లో కదలాడాయి. సెన్సెక్స్ మళ్లీ 80వేల దిగువ స్థాయికి చేరగా.. మదుపర్ల సంపద దాదాపు రూ.3 లక్షల కోట్లు ఒక్క సెషన్‌లో ఆవిరైంది. బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఆ మేర క్షీణించి రూ.450 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 79,029.03 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం నష్టాల్లోనే కొనసాగింది. ఓ దశలో 1200 పాయింట్ల మేర పతనమైన సూచీ..79,020.08 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 964.15 పాయింట్ల నష్టంతో 79,218.05 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 247.15 పాయింట్ల నష్టంతో 23,951 వద్ద స్థిరపడిరది. డాలరుతో రూపాయి మారకం విలువ జీవనకాల కనిష్ఠ స్థాయి అయిన 85.08 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ÷నాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 73 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2635 డాలర్ల స్థాయి వద్ద కొనసాగుతోంది. వచ్చే ఏడాది (2025) మూణ్నాలుగు రేట్ల కోతలను మార్కెట్లు అంచనా వేయగా.. కేవలం రెండుసార్లు మాత్రమే కోత ఉండొొచ్చంటూ ఫెడ్ సంకేతాలు ఇవ్వడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.

## అమెరికాలో బర్డ్ ఫ్లూ కలకలం..

### -కాలిఫోర్నియాలో ఎమర్జెన్సీ విధింపు

**కాలిఫోర్నియా,డిసెంబర్ 19(నినాదం న్యూస్):** అమెరికాలోని కాలిఫోర్నియాలో బర్డ్ ఫ్లూ (హెచ్5ఎన్1) కలకలం రేపుతోంది. 34 మంది ఈ వైరస్ బారిన పడడంతో రాష్ట్రంలో ఎమర్జెన్సీ విధిస్తూ గవర్నర్ గవిన్ న్యూసమ్ ఆదేశాలు జారీ చేశారు. వైరస్ వ్యాప్తిని అరికట్టే చర్యలు తీసుకుంటున్నట్టు గవర్నర్ తెలిపారు. దక్షిణ కాలిఫోర్నియాలోని ఓ డెయిరీ ఫాంలోని ఆవుల్లో ఈ వైరస్‌ను గుర్తించారు. వైరస్ ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి సంక్రమించిన ఆధారాలు లభించలేదని గవర్నర్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఈ వైరస్ బారినపడిన వారందరూ ఆ డెయిరీ ఫాంలో పనిచేసినవారు, అక్కడికి దగ్గర్లో ఉన్నవారేనని వివరించారు. ఈ వైరస్ వల్ల సాధారణ ప్రజలకు ఎలాంటి ముప్పు లేదని అమెరికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలిపింది.

## అమెరికా వీసా దరఖాస్తుల్లో నిరీక్షణకు తెర

### -నిబంధనలు సులభతరం చేసిన అమెరికా



**న్యూఢల్లీ, డిసెంబర్ 19(నినాదం న్యూస్):** అమెరికా వెళ్లాలనుకునే భారతీయులకు అగ్రరాజ్యం మరో శుభవార్త చెప్పింది. వీసా ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్ కోసం నెలల తరబడి నిరీక్షించే పరిస్థితిని తగ్గించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం షెడ్యూలింగ్, రీషెడ్యూలింగ్‌లో కొత్త నిబంధనలు తీసుకొస్తోంది. ఇకపై ఎలాంటి అదనపు ఫీజు లేకుండా ఒకసారి అపాయింట్‌మెంట్‌ను రీషెడ్యూల్ చేసుకునే అవకాశం కల్పించనుంది. జనవరి 1, 2025 అంటే నూతన సంవత్సరం నుంచి ఈ కొత్త రూల్స్‌ను అమలు చేయనున్నట్లు భారత్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం వెల్లడిరచింది. 'ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా వీసా ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్‌లు కల్పించాలి. వెయిటింగ్ సమయాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో నిబంధనల్లో కొన్ని మార్పులు చేస్తున్నాం. జనవరి 1 నుంచి ఇవి అమల్లోకి రానున్నాయి. నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసా కోసం దరఖాస్తు చేసుకునేవారు వీరికు నచ్చిన లొకేషన్‌లో ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్ కు తొలి షెడ్యూల్‌చేసుకోవచ్చు. ఒకవేళ ఏ కారణం చేతన్కైనా వీరీరు రీషెడ్యూల్ చేసుకోవాల్సిన పరిస్థితి వస్తే.. ఎలాంటి అదనపు రుసుము లేకుండా ఒకసారి షెడ్యూల్‌ను మార్చుకోవచ్చు. ఆ తర్వాత ఒకవేళ వీరీరు అపాయింట్‌మెంట్‌ను మిస్ అయినా.. లేదా రెండోసారి రీషెడ్యూల్ చేసుకోవాలనుకున్నా.. కొత్త అపాయింట్‌మెంట్ కింద బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. దానికి వీరీరు మళ్లీ అప్లికేషన్ రుసుము చెల్లించాలి' అని ఎంబసీ ఓ ప్రకటనలో వెల్లడిరచింది. అపాయింట్‌మెంట్ ప్రక్రియను సులభతరం, వేగవంతం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు దౌత్యకార్యాలయం తెలిపింది. దరఖాస్తుదారులు షెడ్యూల్ చేసుకున్న సమయంలో ఇంటర్వ్యూలకు హాజరవ్వాలని సూచించింది. గత కొంతకాలంగా భారతీయులు అమెరికా వీసా అపాయింట్‌మెంట్ల కోసం నెలల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొన్న సంగతి తెలిసిందే.

## నటుడు మోహన్ బాబుకు షాక్

### -ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ



**హైదరాబాద్,డిసెంబర్ 19 (నినాదం న్యూస్):** సినీ నటుడు మోహన్‌బాబుకు హైకోర్టులో షాక్ తగిలింది. ముందస్తు బెయిల్ కోసం ఆయన తరపు న్యాయవాదులు వేసిన పిటిషన్‌పై హైకోర్టు ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేదు. కనీసం మోహన్‌బాబును సోమవారం వరకు అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని ఆయన తరపున న్యాయవాది కోర్టును కోరగా న్యాయమూర్తి అంగీకరించలేదు. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా వాడివేడి వాదనలు జరిగాయి. హత్యాయత్నం కేసు పెట్టడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని మోహన్ బాబు కలిశారని ప్రతివాది తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. చాలా ప్రభావంతమైన వ్యక్తి కావడంతో సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని మోహన్‌బాబుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయవద్దని కోర్టును ప్రతివాది తరపు లాయర్ కోరారు. అరెస్ట్ భయంతో మోహన్‌బాబు దుబాయి పారిపోయారని కోర్టుకు చెప్పగా.. మోహన్‌బాబు తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది రవి చందర్ తన క్లయింయింట్ దుబాయి పారిపోలేదని తెలిపారు. మోహన్‌బాబు తరపు న్యాయవాది వాదనలు విన్న తర్వాత న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ మోహన్‌బాబు ఇక్కడే ఉన్నారనే విషయాన్ని అఫిడవిట్ రూపంలో తెలియజేయాలని ఆదేశించారు. దీనిపై మోహన్‌బాబు తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ సోమవారం వరకు తన ÷%-%లకెయింట్‌ను అరెస్ట్ చేయకుండా ఉపశమనం కల్పించాలని కోరారు. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించిన న్యాయస్థానం, అఫిడవిట్ దాఖలు చేసిన తర్వాత ముందస్తు బెయిల్‌పై తీర్పు వెల్లడిస్తామని పేర్కొంది. సోమవారంలోపు అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

# పార్లమెంట్ వద్ద గందరగోళ వాతావరణం

-పరస్పర ఆందోళనలకు దిగిన కాంగ్రెస్, బిజెపి పక్షాలు
-తోపులాటలో ఇద్దరు బిజెపి ఎంపిలకు గాయాలు
-ఇద్దరినీ చికిత్స కోసం అస్పత్రికి తరలింపు
-తమను కావాలనే అడ్డుకున్నారని రాహుల్ ఎదురుదాడి



**న్యూఢల్లీ,డిసెంబర్19(నినాదం న్యూస్):** పార్లమెంట్ ప్రాంగణంలో గురువారం గందరగోళ వాతావరణం నెలకొంది. పరస్పర తోపులాటల్లో బిజెపి ఎంపిలు ఇద్దరికి గాయాలయ్యాయి. ఆయనను హుటాహుటిని ఆస్పత్రికి తరలించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. అటు అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించిందని ఆరోపిస్తూ అధికార పక్షం కూడా నిరసన చేపట్టారు. ఇరువర్గాల ఆందోళనలతో పార్లమెంట్ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇందులో భాజపాకు చెందిన ఇద్దరు ఎంపీలు తీవ్రంగా గాయపడ్డారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తోయడం వల్లే వీరు గాయపడ్డారని భాజపా ఆరోపిస్తోంది. పార్లమెంట్‌లోని మకరద్వారం వద్ద ఉన్న గోడ ఎక్కి ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలు ప్లకార్డులు చూపిస్తూ ఆందోళన చేపట్టారు. అదే సమయంలో అక్కడకు ఎన్డీయే కూటమి ఎంపీలు వచ్చారు. వీరిని లోపలికి వెళ్లకుండా విపక్ష నేతలు అడ్డుకున్నారని భాజపా ఆరోపించింది. ఈ క్రమంలోనే కొంత గందరగోళం చోటుచేసుకుని భాజపా ఎంపీలు ముకేశ్ రాజ్‌పుత్, ప్రతాప్ చంద్ర సారంగి కిందపడి గాయపడ్డారు. వీరిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఎంపీ ముకేశ్ రాజ్‌పుత్‌కు ఐసీయూలో చికిత్స అందించారు. మరో ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగి తలకు గాయమైంది. వీరి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు స్పందించారు. 'ఇద్దరు ఎంపీల తలలకు దెబ్బలు తగిలాయి. సారంగి తలకు లోతైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. తలకు కుట్లు వేశాం. ముకేశ్ రాజ్‌పుత్ స్పృహ కోల్పోయిన స్థితిలో వచ్చారు. వైద్యం అందించాక ఆయన కోలుకుని స్పృహలోకి వచ్చారు' అని వైద్యులు వెల్లడిరచారు. వీరిని పలువురు కేంద్రమంత్రులు, తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ప్రధాని మోదీ ఫోన్లో పరామర్శించారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి తీసుకెళ్లే సమయంలో ఎంపీ ప్రతాప్ సారంగి విరీడియాతో మాట్లాడుతూ.. 'నేను మెట్ల వద్ద నిల్చొని ఉండగా.. రాహుల్ గాంధీ ఓ ఎంపీని నెట్టేశారు. ఆయన వచ్చి నాపై పడటంతో నేను కిందపడ్డాను' అని ఆరోపించారు. ఈ ఘటన నేపథ్యంలో రాహుల్ గాంధీపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని భాజపా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. 'జరిగిందంతా వీరీ కెమెరాల్లో కనబడి ఉండొచ్చు. నేను పార్లమెంట్ లోపలికి వెళ్తుండగా భాజపా ఎంపీలు నన్ను అడ్డుకొనే ప్రయత్నం చేశారు. తోసేశారు. బెదిరించారు. మల్లికార్జున్ ఖర్గేను కూడా నెట్టేశారు. మాకు లోపలికి వెళ్లే హక్కు ఉంది. కానీ, వారు అడ్డుకుంటున్నారు. ఇక్కడ ప్రధాన సమస్య ఏంటంటే.. రాజ్యాంగంపై వారు దాడి చేస్తున్నారు. అంబేద్కర్‌ను అవమానించారు' అని రాహుల్ దుయ్యబట్టారు. భాజపా ఎంపీలే తమను అడ్డుకున్నారని ఆరోపిస్తూ అందుకు సంబంధించిన వీడియోను కాంగెస్ 'ఎక్స్'లో షేర్ చేసింది. అంతేగాక, ప్రస్తుత వ్యవహారంపై స్పీకర్ ఓం బిర్లాకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ రాశారు. 'ఆందోళన సమయంలో భాజపా ఎంపీలు నన్ను నెట్టేశారు. దాంతో నా మోకాలికి గాయమైంది' అని తెలిపారు. తోపులాట ఘటనపై విచారణ జరపాలని లేఖలో పేర్కొన్నారు. ఈ పరిణామాల వేళ పార్లమెంట్ ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి.

# అంబేడ్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు



**హైదరాబాద్,డిసెంబర్19(నినాదం న్యూస్):** అంబేద్కర్‌ను అవమానించిన కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని తెలంగాణ కాంగ్రెస్ డిమాండ్ చేసింది. పార్లమెంట్ లో అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసనకు దిగారు. అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరిచారని.. ఆయన వెంటనే రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేస్తూ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అసెంబ్లీలోని గాంధీ విగ్రహం దగ్గర ఆందోళన చేశారు.మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు ఆందోళనలో పాల్గొన్నారు. అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ ఈ ధర్నా చేస్తోంది. అంబేద్కర్ తమకు దేవుడు లెక్క అని, అమిత్ షా క్షమాపణలు చెప్పాలని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాజ్యాంగ వ్యతిరేకి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నినాదాలు చేసింది. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. 'మేము దేవుళ్లను ఆరాధిస్తాం. డా.బీఆర్ అంబేద్కర్ కూడా మాకు దేవుడు లెక్క. అంబేద్కర్‌పై చేసిన వాఖ్యలు ప్రజల మనుసుని గాయపర్చాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాటలు అగ్రవర్ణాల పోకడను గుర్తు చేసేలా ఉన్నాయి. అమిత్ షాను బర్థరఫ్ చేస్తే ప్రజల మనసుకు కలిగిన గాయానికి కొంత ఊరట కలిగినట్లు ఉంటుంది. వెంటనే ప్రధాని మోడీ స్పందించి అమిత్ షాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని పిసిసి చీఫ్ అన్నారు. ఈ ఆందోళనలో మంత్రి పొన్నంతో పాటు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ కుమార్,పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. అంబేద్కర్..అంబేద్కర్. . అంబేద్కర్ అని అనడం ఈ మధ్య ఫ్యాషన్ అయిపోయింది.. అంబేద్కర్ పేరు కంటే.. దేవుడి పేరు స్మరించినా స్వర్గానికి వెళ్లేవారు అంటూ రాజ్యసభలో అమిత్ చేసిన వ్యాఖ్యలు గత రెండు రోజులుగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. అంబేద్కర్‌ను నిండు సభలో అమిత్ షా అవమానించారని.. ఆయన వెంటనే రాజీనామా చేయాలని ప్రతిపక్ష పార్టీలు ఆందోళనకు దిగాయి. గురువారం కూడా పార్లమెంట్ భవనం ముందు కాంగ్రెస్‌తో పాటు ఇండియా కూటమిలోని ఇతర పార్టీల ఎంపీల పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. అంబేద్కర్ చిత్రపటాలను చేతిలో పట్టుకుని జై భీం.. జై జై భీం నినాదాలతో ఎంపీలు హోరెత్తించారు.

## బెట్టింగ్‌కు బానిసై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు

**హైదరాబాద్,డిసెంబర్ 19(నినాదం న్యూస్):** అమాయ కులను ఆన్‌లైన్ జూదం(బెట్టింగ్) కూపంలోకి లాగేందుకు కొందరు చిత్ర విచిత్ర వేషాలను వేస్తున్నారంటూ టీజీఎస్? ఆర్టీసీ ఎండీ సజ్జనార్? ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ ఆకతాయి సామాజిక మాధ్యమంలో పోస్టుచేసిన వీడియోను ఆయన షేర్ చేశారు. తమ వ్యక్తిగత స్వార్థం కోసం ఎంతో మందిని ఆన్?లైన్? బెట్టింగ్?కు అలవాటు చేస్తూ సొమ్ముచేసుకుంటున్నారని మండిపడ్డారు. అరచేతిలో వైకుంఠం చూపించే ఇలాంటి సంఘ విద్రోహ శక్తుల వలలో చిక్కుకోవద్దని ఆయన యూత్?కు హెచ్చరించారు. బెట్టింగ్?నకు బానిసై విలువైన భవిష్యత్?ను చేజేతులా నాశనం చేసుకోవద్దని సజ్జనార్? హితవుపలికారు. ఈ మేరకు ఆయన వీడియోను షేర్? చేశారు. ఇటీవల కాలంలో బెట్టింగ్? యాప్?లు బారిన పడి కొంతమంది యువత విలువైన డబ్బును పోగొట్టుకుంటున్నారు. కొందరు అప్పుల పాల్కె ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇటీవలకాలంలో ఇలాంటి ఘటనలు మరింతగా పెరుగుతున్నాయి.

# 'బలగం' మొగిలయ్య కన్నుమూత

**-అనారోగ్యంతో చికిత్స పొందుతూ కన్నుమూత**

**-నీ పాటకు చెమర్చని కళ్ళు లేవు**

**-నీ పాట తెలంగాణ బలగాన్ని మళ్లీ చాటింది : కేటీఆర్**



**హైదరాబాద్,డిసెంబర్ 19(నినాదం న్యూస్):** జానపద కళాకారుడు, 'బలగం' మూవీ ఫేమ్ మొగిలయ్య తుది శ్వాస విడిచారు. ఆయన వయసు 67 సంవత్సరాలు. వరంగల్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన గురువారం తెల్లవారుజామున కన్ను మూసినట్టుగా తెలుస్తోంది. దీంతో పలువురు ప్రముఖులు, మూవీ లవర్స్ ఆయనకు సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు. మొగిలయ్య స్వగ్రామం వరంగల్ జిల్లాలోని, నర్సంపేట నియోజకవర్గంలో ఉన్న దుగ్గొండి. మొగులయ్య తన భార్య కొమరమ్మతో కలిసి బుర్రకథలు చెప్పుకుంటూ జీవితాన్ని గడుపుతున్నారు. ఈ దంపతులకు పూర్వీకుల నుంచి సాంప్రదాయంగా అబ్బిన ఈ బుర్రకథ కళను ప్రేక్షకుల ముందు ప్రదర్శించడమే జీవనాధారం. మొగిలయ్య, కొమరమ్మ దంపతులు ఇప్పటిదాకా వరంగల్, కరీంనగర్, సిరిసిల్ల, గోదావరిఖని, మంచిర్యాల వంటి జిల్లాలో బుర్ర కథలు చెప్పారు. దానిపై వచ్చిన ఆదాయం తోనే ఇన్నాళ్లు కుటుంబాన్ని నెట్టుకొచ్చారు. అయితే ఈ దంపతులు 'బలగం' సినిమాలో అవకాశం రాగా, క్లైమాక్స్ లో పాడిన పాట అందరినీ ఎమోషనల్ చేసింది.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు, కుటుంబ విలువలను 'బలగం' సినిమాలో డైరెక్టర్ వేణు యెల్దండి కండ్లకు కట్టినట్టు చూపించిన విషయం తెలిసిందే. అయితే ఆ సినిమాలో మెయిన్ హైలెట్ ప్రముఖ జానపద కళాకారుడు మొగిలయ్య పాడిన క్లైమాక్స్ పాట. సినిమా మొత్తం ఒక ఎత్తు అయితే, మొగిలయ్య పాడిన ఆ పాట మరో ఎత్తు. ప్రేక్షకులకు సినిమా అంతగా కనెక్ట్ కావడానికి ఈ పాటే కారణం. ఈ పాటతో మొదలయ్యకు ఒక్కసారిగా మంచి గుర్తింపు లభించింది. దీంతో మొగులయ్య దంపతులు సినీ లోకానికి పరిచయం అయ్యారు. ఇక తాజాగా మొగిలయ్య ఇక లేరనే విషయం తెలిసిన 'బలగం' సినిమా డైరెక్టర్ వేణు యెల్దండితో పాటు ఆ సినిమాలో నటించిన నటీనటులు సంతాపాన్ని తెలియజేశారు. సోషల్ మీడియాలో నెటిజన్లు మొగిలయ్యకు నివాళులు అర్పిస్తూ కామెంట్స్ చేస్తున్నారు. గత కొంతకాలం నుంచి మొగిలయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన రెండు కిడ్నీలు సరిగ్గా పని చేయకపోవడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో ఉంచి మొగులయ్యకు చికిత్స అందిస్తున్నారు. అయితే వారానికి రెండుసార్లు ఆయనకు డయాలసిస్ జరుగుతుండగా, ఇటీవలే గుండె సమస్యలు కూడా తలెత్తాయని మొగులయ్య కుటుంబ సభ్యులు వెల్లడిరచారు. ఈ నేపథ్యంలోనే మొగిలయ్య తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో ఆయన కుటుంబ సభ్యులు స్థానిక ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స తీసుకుంటుండగా ఆయన ఆరోగ్య పరిస్థితి మరింత విషమించడంతో, గురువారం తెల్లవారుజామున ఆసుపత్రిలోనే చికిత్స తీసుకుంటూ ఆయన తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. ఇక మొగిలయ్య బ్రతికుండగా ఆయన వైద్య ఖర్చులకు 'బలగం' సినిమా డైరెక్టర్ వేణు యెల్దండితో పాటు చిత్ర యూనిట్ ఆర్థిక సహాయాన్ని అందించింది. 'బలగం' టీం మాత్రమే కాదు మెగాస్టార్ చిరంజీవి, మరోవైపు ప్రభుత్వం కూడా ఆర్థిక సహాయాన్ని అందించి, మొగిలయ్య కుటుంబాన్ని ఆపద సమయంలో ఆదుకున్నారు. అయితే ఇంత చేసినప్పటికీ మొగిలయ్య తాజాగా అనారోగ్యంతో కన్నుమూయడం వారి కుటుంబాన్ని శోకసంద్రంలో ముంచెత్తింది. ప్రముఖ జానపద కళాకారుడు బలగం మొగులయ్య మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పాటకు చలించని హృదయం లేదన్నారు. పాట ద్వారా తెలంగాణ ప్రేమైక జీవనాన్ని ఆవిష్కరించారని చెప్పారు. మాయమైపోతున్న కుటుంబ సంబంధాలను మళ్లీ గుర్తుచేశారన్నారు. మొగులయ్య మరణించినా పాట రూపంలో బతికే ఉంటారని చెప్పారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధ్కైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. 'నీ పాటకు చెమర్చని కళ్ళు లేవు, చలించని హృదయం లేదు. నీ పాట ద్వారా తెలంగాణ ప్రేమైక జీవనాన్ని ఆవిష్కరించావ్. మాయమైపోతున్న కుటుంబ సంబంధాలను మళ్లీ గుర్తు చేసింది. మొగులన్నా.. నీ పాట తెలంగాణ బలగాన్ని మళ్లీ చాటింది. మానవీయకోణాన్ని ఆకాశమంత ఎత్తులో నిలిపింది. మొగులయ్య గారు మరణించినా పాట రూపంలో బతికే ఉంటారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలి. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధ్కైర్యాన్ని ప్రసాదించాలి' అని ట్వీట్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీవి ద్వంద్వ ప్రమాణాలు

**-అదానీకి, మోదీకి వ్యతిరేకంగా మీరు పోరాడుతున్నారు**

**-తెలంగాణలో అందుకు పూర్తి భిన్నంగా మీ పార్టీ సిఎం చర్యలు**

**-అదానీ మీకు శత్రువు, రేవంత్‌కు మిత్రుడా?**

**-అదానీ గ్రూప్‌కు మీ ముఖ్యమంత్రి రెడ్ కార్పెట్ పరిచారు**

**-తెలంగాణ ప్రజల తరపున రాహుల్‌కు కేటీఆర్ లేఖ**



**హైదరాబాద్,డిసెంబర్ 19(నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని దీనిపై తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేఖ రాశారు. లేఖలో ఏం చెప్పారంటే..." కాంగ్రెస్ ప్రదర్శిస్తున్న వైరుధ్య, ద్వంద్వ ప్రమాణాలకు సమాధానాలు కోరాలని తెలంగాణ ప్రజల తరపున నేను లేఖ రాస్తున్నారు. గౌతమ్ అదానీకి, ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా మీరు, మీ పార్టీ నేతలు దేశ వ్యాప్తంగా పోరాడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు. తెలంగాణలో మీ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నట్టు కథనాలు వస్తున్నాయి. గౌతమ్ అదానీ, కేంద్రప్రభుత్వ అవినీతికి వ్యతిరేకంగా ఏఐసీసీ పిలుపు మేరకు డిసెంబర్ 18న తెలంగాణ పీసీసీ 'చలో రాజ్ భవన్' కార్యక్రమం చేపట్టింది. అదానీకి వ్యతిరేకంగా యుద్ధం అని పార్టీ పిలుపు ఇస్తుంటే తెలంగాణలో మీ ముఖ్యమంత్రి అదానీ గ్రూప్‌కు రెడ్ కార్పెట్ పరిచారు. గౌతమ్ అదానీని రేవంత్ రెడ్డి ఘన స్వాగతం పలికడమే కాకుండా అదానీ గ్రూప్‌కు పెట్టుబడులు, ప్రాజెక్టులకు ప్రక్రియను సులభతరం చేశారు. గత జనవరిలో దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో వేల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకున్నారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే ప్రయత్నంలో, విద్యుత్ బిల్లుల వసూలు ప్రాజెక్టును అదానీకి అప్పగించాలని యోచిస్తున్నట్లు కథనాలు వస్తున్నాయి. ఇది మీ పార్టీ నిబద్ధతను ప్రశ్నిస్తోంది. మీ పార్టీ క్రోనీ క్యాపిటలిజానికి, అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతుంటే వంత్ రెడ్డి భారీ విరాళాన్ని ఎందుకు స్వీకరించారు. గౌతమ్ అదానీ నుంచి 100 కోట్లు తీసుకోవడం క్విడ్ ప్రోకో కాదా? ఈ అపవిత్ర ఒప్పందాన్ని బహిర్గతం చేసిన తర్వాతే ఆ విరాళాన్ని రేవంత్ తిరిగి ఇచ్చేశారు. సీక్రెట్‌గా తీసుకోవడం దొరికినప్పుడే వాటిని ఇచ్చేయడం, అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలన్న కాంగ్రెస్ పార్టీ ఆలోచన ఇదేనా? ఇది అంతటితో ఆగలేదు. క్యాబినెట్ మంత్రుల్కైన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హైదరాబాద్‌లో భూముల ఒప్పందాలను ఖరారు చేసేందుకు అదానీ గ్రూప్ ప్రతినిధులను స్టార్ హొటళ్లలో కలిశారు. ఈ బ్యాక్‌రూమ్ డీలింగ్‌లు మీ పబ్లిక్ స్టంట్‌లకు విరుద్ధంగా ఉంటోంది. ఒకవైపు మీరు అదానీని అవినీతికి చిహ్నంగా చూపించి, ఆయనను మోడీ 'క్రోనీ క్యాపిటలిస్ట్' అని అంటున్నారు. మరోవైపు అదే అదానీని తెలంగాణలోని మీ ముఖ్యమంత్రి, మంత్రులు కౌగిలించుకుంటున్నారు. ఈ ద్వంద్వ ప్రమాణం, నిజంగా అదానీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాడుతోందా లేదా ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందాఅనే అనుమానం కలుగుతుంది. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నారా లేక బీజేపీకి, దాని కార్పొరేట్ మిత్రులకు ప్రాక్సీగా వ్యవహరిస్తున్నారా? తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి. తెలంగాణ, దేశ ప్రజలు గమనిస్తున్నారు. మీరు వచ్చి మీ వైఖరిని స్పష్టం చేయాల్సిన సమయం ఇదే.అదానీతో 'దోస్తీ'పై మీ ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తారా లేదా ఆయన స్వార్థ ప్రయోజనాల కోసం మౌనంగా ఉంటారా? దీన్ని తెలంగాణ ప్రజలు ఇక సహించరు. అని కేటీఆర్ రాసుకొచ్చారు.

## అమిత్ షా వ్యాఖ్యలపై దేశవ్యాప్త ఉద్యమం

### -కాంగ్రెస్ నేతలు ఖర్గే, రాహుల్ ప్రకటన

**న్యూఢల్లీ,డిసెంబర్19(నినాదం న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అవమానించారని, అందుకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వ్యాఖ్యల్ని ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పునరుద్ఘాటించారు. ఈ వ్యవహారంపై దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపడతామన్నారు. దిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఖర్గే, రాహుల్ సంయుక్తంగా విరీడియా సమావేశం నిర్వహించారు.'అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశాం. అది జరగదని మాకు తెలుసు. అందుకే నిరసనలు చేపట్టాం. అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యల అంశం నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు భాజపా ఇతర అంశాలను లేవనెత్తుతోంది. భాజపా ఎంపీలు మమ్మల్ని పార్లమెంటులోకి రానీయకుండా అడ్డుకున్నారు. నన్ను నెట్టారు. నేను బ్యాలెన్స్ తప్పి కింద పడ్డాను' అని ఖర్గే అన్నారు. భాజపా-ఆరెస్సెస్ ఆలోచన రాజ్యాంగానికి, అంబేద్కర్‌కు వ్యతిరేకమని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు గాను అమిత్ షా క్షమాపణలు చెప్పి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. అలాగే, అదానీ వ్యవహారంపైనా తమ డిమాండ్‌ను లేవనెత్తుతామన్నారు.

## రాహుల్ గాంధీపై చట్టపరంగా చర్యలు

### -బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు వెల్లడి

**న్యూఢల్లీ,డిసెంబర్19(నినాదం న్యూస్):** ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. రాహుల్ వ్యవహార శ్కెలిపై స్పీకర్‌కు, పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. అంబేద్కర్ పేరిట కాంగ్రెస్ చేసిన నీచ రాజకీయాల నిరసిస్తూ ఎన్డీఏ ఎంపీలు శాంతియుతంగా, పార్లమెంట్‌లో నిరసన తెలిపారని గుర్తుచేశారు. గురువారం పార్లమెంట్ వేదికగా రఘునందన్‌రావు విరీడియా పాయింట్‌లో మాట్లాడారు. ఇక చేతిలో రాజ్యాంగం పట్టుకుని, పక్కన దౌర్జన్యం చేసే వాళ్లను పెట్టుకొని.. సీనియర్లను, మహిళలను కూడా గౌరవించకుండా రాహుల్ గాంధీ వ్యవహరించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి, ఎంపీ సారంగి గాయాలకు కారణమైన రాహుల్ గాంధీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అంబేద్కర్‌కు వారసులమని చెప్పే ప్రయత్నం చేస్తుందన్నారు.రెండుసార్లు అంబేద్కర్‌ని ఓడిరచిన పార్టీ కాంగ్రెస్ అని గుర్తుచేశారు. ప్రత్యక్ష ఎన్నికల్లో అంబేద్కర్‌నీ ఓడిరచడమే కాకుండా, తమ కుటుంబానికి కాంగ్రెస్ భారతరత్న ఇచ్చుకుందని మండిపడ్డారు. ఈ దేశ రాజ్యాంగ నిర్మాతకు అంబేద్కర్‌కు మాత్రం ఎందుకు భారతరత్న ఇవ్వలేదని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ నేతలు బీఆర్ అంబేద్కర్ వారసులమని చెప్పుకుంటున్నారని ధ్వజమెత్తారు. అంబేద్కర్ నడయాడిన ప్రాంతాలను పంచ తీర్థగా బీజేపీ సర్కార్ అభివృద్ధి చేసిందని తెలిపారు. పార్లమెంట్‌లో జరిగిన దాడికి తాను ప్రత్యక్ష సాక్షిని అని ఎంపీ రఘునందన్‌రావు పేర్కొన్నారు.

## రాజ్యసభ ఛైర్మన్‌పై అభిశంసన నోటీసు తిరస్కరణ

**న్యూఢల్లీ, డిసెంబర్ 19(నినాదం న్యూస్):** రాజ్యసభ ఛ్కెర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ అభిశంసనకు ప్రతిపక్షాలు ఇచ్చిన నోటీసును సభ డిప్యూటీ ఛ్కెర్మన్ హరివంశ్ తిరస్కరించారు. ధన్‌ఖడ్‌ను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని నిరాధార ఆరోపణలతో, ప్రచారం కోసమే నోటీసు ఇచ్చినట్లు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు రాజ్యసభ డిప్యూటీ ఛ్కెర్మన్ తన నిర్ణయాన్ని రాజ్యసభ సెక్రటరీ జనరల్‌కు, సభకు తెలియజేశారు. ఈ నోటీసులకు వాస్తవ ప్రాతిపదికన లేదని, చట్టబద్ధమైన ఆందోళన కంటే ప్రచారం పొందడమే లక్ష్యంగా ఉందని డిప్యూటీ ఛ్కెర్మన్ పేర్కొన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్యంలో అత్యున్నత రాజ్యాంగ హెూదా అయిన ఉపరాష్ట్రపతిని అప్రతిష్టపాలు చేసే చర్యలుగా అభివర్ణించారు. తనపై నోటీసులు రావడం వల్ల అభిశంసన తీర్మానంపై నిర్ణయం తీసుకోకుండా ధన్‌ఖడ్ తప్పుకున్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ ఛ్కెర్మన్ నిర్ణయం తీసుకున్నారు. డిసెంబర్ 10న వివిధ అంశాలపై అధికార, ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలతో పార్లమెంటు ఉభయసభలు వాయిదా పడ్డాయి. ఆ తర్వాత విపక్ష పార్టీల ఎంపీలు రాజ్యసభ ఛ్కెర్‌పర్సన్ జగదీప్ ధన్‌ఖడ్‌పై అవిశ్వాస తీర్మానానికి నోటీసు అందజేశాయి. సభలో ఆయన ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. మొత్తం 60 మంది ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకాలు చేశారు. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, ఆర్‌జేడీ, సీపీఐ, సీపీఎమ్, జేఎమ్ఎమ్‌కు చెందిన దాదాపు 60 మంది ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకాలు చేశారు. అయితే, కాంగ్రెస్ అధ్య క్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛ్కెర్?పర్సన్ సోనియా గాంధీ, ఇతర పార్టీల ఫ్లోర్? లీడర్లు తీర్మానంపై సంతకాలు చేయలేదు. కాంగ్రెస్ అగ్రనేతలు తీర్మానంపై సంతకం చేయలే దని ఆ పార్టీ వెల్లడిరచింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(బీ) ప్రకారం కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ (రాజ్యసభ) తీర్మానం ద్వారా ఉపరాష్ట్రపతిని ఆయన / ఆమెను పదవి నుంచి తొలగించవచ్చు.

### సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు

# హై పవర్ వేతనాలు అమలు కు అసెంబ్లీలో తీర్మానం చేయాలి

**-అశోక్ -రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ సి సి డబ్ల్యు యు (ఐ ఎఫ్ టీ యు)**

**-సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు హై పవర్ వేతనాలు అమలుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలి**



**8ఇంక్లైన్ కాలనీ, డిసెంబర్ 19,నినాదం న్యూస్.** సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలుకు నేడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయాలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సింగరేణి వ్యాప్తంగా ఈనెల 19, 20, 21, తేదీలలో డిమాండ్స్ డే గా నిర్వహించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్( ఎస్ సి సి డబ్ల్యు యు - ఐ ఎఫ్ టీ యూ) రాష్ట్ర కమిటీ నిర్ణయ ఉంచడం జరిగింది. రాష్ట్ర కమిటీ నిర్ణయాల్లో భాగంగా ఈరోజు 8వ కాలనీ ఆర్ జి టు డివిజన్ పరిధిలోని వివిధ కాంట్రాక్ట్ సెక్షన్లలో గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లిబి అశోక్ (ఎస్ సి సి డబ్ల్యు యూ–ఐ ఎఫ్ టి యు) సింగరేణి కాంగ్రెస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణిలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్టు కార్మికులకు 100 రోజుల వేతనాలు పెంచుతామని గెలిచిన ఎమ్మెల్యేలు మంత్రులు కార్మిక వర్గానికి మాట ఇచ్చి సంవత్సరం గడిచిపోయింది. ఇప్పటివరకు రెండు సార్లు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది. సమావేశాల్లో కోల్బెల్ట్ ఎమ్మెల్యేలు ప్రభుత్వం దృష్టికి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల సమస్యను అసెంబ్లీలో మాట్లాడి తీసుకు వెళ్లినప్పటి కీ ప్రభుత్వము నుండి ఎలాంటి స్పందన లేదు. అదేవిధంగా డిప్యూటీ సీఎం ఈ యొక్క కాంట్రాక్ట్ కార్మికుల జీవన విధానం వేతనాల పై ప్రత్యేక అనుభవాన్ని అతను పాదయాత్ర సందర్భంగా వచ్చిన అనుభవాన్ని ఎన్నో దపాల మీటింగుల్లో చెప్పడం జరిగింది. అయినను కార్మికుల వేతనాల పెంపుదల విషయంలో ప్రభుత్వం జాప్యం చేయడం జరుగుతుంది. గత ప్రభుత్వాలు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ఎడల అనుసరించిన విధానాన్ని కార్మిక వర్గం ఈ దఫా కోల్ బెల్ట్ ఏరియా మొత్తం కాంగ్రెస్ పార్టీని గెలిపించడం జరిగిందన్నారు. కాబట్టి ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని గత ప్రభుత్వాలు అనుసరించిన విధానాలను తిరిగి పునరావృతం కాకుండా చూసుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులు మూడు రోజులు డిమాండ్స్, ప్లే కార్డ్స్ తో తమ నిరసనను తెలియజేయాలని ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే హై పవర్ కమిటీ వేతనాలు అమలుకు చర్యలు తీసుకోవాలని కార్మిక వర్గం నుండి మరో మారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇరుగురాల గట్టయ్య, విజయలక్ష్మి, ఈ పోచం, గుడిసెల రాయమల్లు జయలక్ష్మి, రవి, ఉమా, కళమ్మ, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల దండోరాను జయప్రదం చేయండి

**మంథని డిసెంబర్ 19( నినాదం న్యూస్):** హైదరాబాద్ లో జనవరి 27న జరుగబోయే వెయ్యి గొంతుల లక్ష డప్పుల మహా ప్రదర్శన మాదిగల మహా దండోరాను విజయవంతం చేయాలని ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు కాకిపేట మధునయ్య పిలుపునిచ్చారు. ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో ఎంఆర్పిఎస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27న జరిగే వెయ్యి గొంతుల లక్ష డప్పుల మహా ప్రదర్శన మాదిగల మహా దండోరాను ముత్తారం. మండలం నుంచి మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండారి శంకర్, అధికార ప్రతినిధి మేదర శేఖర్, ప్రధాన కార్యదర్శి రామగళ్ల రాజ్ కుమార్, ఎంఎస్పి మండల అధ్యక్షులు కొమురయ్య , ఉపాద్యక్షులు జంపయ్య, ముఖ్య సలహాదారులు ఇనుముల ప్రదీప్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఎల్లయ్య తదితరులున్నారు

## అంబేద్కర్ మా దేవుడు.. అమిత్ షా క్షమాపణలు చెప్పాలే

**డోర్నకల్ /మరిపెడ డిసెంబర్ 19(నినాదం న్యూస్ ):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తమకు దేవుడని.. ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ తరపున యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జాటోత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల మనోభావాలు దెబ్బతీశారన్నారు.భారత రాజ్యాంగానికే ఇది ఘోర అవమానమన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని అమలు చేసే సంఘ్ పరివార్ కుట్రలో భాగంగానే అమిత్ షా ఇలాంటి వ్యాఖ్యలు చేశారన్నారు. రాజ్యాంగం,జాతీయ జెండాపై బీజేపీకి గౌరవం లేదని మరోసారి నిరూపితమైందన్నారు.వెంటనే కేంద్రమంత్రి పదవికి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# కొడంగల్‌లో మెడికల్ కాలేజీ..

**హైదరాబాద్,డిసెంబర్ 19(నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్‌లో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నామని.. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడిరచారు. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి కొడంగల్ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభిస్తామని చెప్పారు. మెడికల్ కాలేజీకి అనుబంధంగా నర్సింగ్, పారామెడికల్ కాలేజీలు కూడా ప్రారంభిస్తున్నామని వివరించారు. ఆరోగ్య రంగానికి సంబంధించి శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఈ ఏడాది 8 కొత్త మెడికల్ కాలేజీలను ప్రారంభించామని మంత్రి దామోదర గుర్తు చేశారు. ఒక్కో కాలేజీలో 50 సీట్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. అన్ని కాలేజీల్లో ఎన్ఎంసీ నిబంధనలకు అనుగుణంగా ఫాకల్టీని నియమించామని స్పష్టం చేశారు. కొత్తగా ఏర్పాటు చేసే మెడికల్ కాలేజీతో తెలంగాణలో ప్రభుత్వ వైద్య కళాశాలల సంఖ్య 35కు చేరుకోనుంది. కొడంగల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో 50 ఎంబీబీఎస్ సీట్లతో పాటు 60 బీఎస్సీ నర్సింగ్, 50 ఫిజియోథెరపీ, 30 పారామెడికల్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి. మెడికల్ కాలేజీ , నర్సింగ్ కాలేజీ, ఫిజియోథెరపీ కళాశాలలతో పాటు 220 పడకల టీచింగ్ హాస్పటల్ నిర్మాణం కోసం రూ.224.50 కోట్లు మంజూరు చేస్తూ.. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. వైద్య కళాశాల భవనాలను రూ.124.5 కోట్లతో నిర్మిస్తారు. నర్సింగ్ కాలేజీ భవనాలను రూ.46 కోట్లతో, ఫిజియోథెరపీ కళాశాల భవనాలను రూ.27 కోట్లతో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్నారు. కొడంగల్ నియోజకవర్గంలో 220 పడకల ఆసుపత్రిని రూ.27 కోట్లతో టీఎస్ఎం ఎస్ఐడీసీ నిర్మిస్తుంది. విద్యార్థుల కోసం పూర్తిస్థాయిలో హాస్టళ్లను కూడా నిర్మిస్తారు. కొత్త కళాశాలల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డీఎంఈ, ఇతర విభాగాధిపతులను వైద్య, ఆరోగ్యశాఖ ఆదేశించింది. ప్రతి ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధంగా నర్సింగ్, ఫిజియోథెరపీ, పారామెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలని సర్కారు నిర్ణయించిన.. నేపథ్యంలో కొడంగల్‌లో నాలుగు కళాశాలలు ఏర్పాటు కానున్నాయి. రాష్ట్రంలోని అన్ని హాస్పిటల్స్‌లో కలిపి 2500 కు పైగా డయాగ్నస్టిక్స్ యంత్రాలు ఉన్నాయని.. ఈ యంత్రాల మెయింట నన్స్, రిపేర్లకు స్పెషల్ సెల్స్ ఏర్పాటు చేశామని మంత్రి దామెదర రాజనర్సింహ వెల్లడిరచారు. అవస రాన్ని బట్టి అవసరమైన చోట ఎంఆర్ఐ స్కానింగ్ సర్వీసులు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

## సేవా రంగంలో నర్సంపేట శివగంగ కోలాట బృందం



**నర్సంపేట డిసెంబరు 19 (నినాదం న్యూస్ ) :** నర్సంపేట పట్టణం లొ శ్రీ శివ గంగ కోలాట బృందం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తూ సేవా రంగంలో ముందుండి పనిచేస్తుంది. నర్సంపేట పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ లో మరియు వరంగల్ క్రాస్ రోడ్డు లోని న్యూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు శ్రీ శివ గంగ కోలాట బృందం ఆధ్వర్యంలో ప్రతి సోమవారం ప్రజలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. శ్రీ శివ గంగ కోలాట బృందం అధ్యక్షులు ఇరుకుల అమల ప్రధాన కార్యదర్శి ధోని డాన్స్ అకాడమీ మాస్టర్ ధోని రంజిత్ కుమార్ సెక్రటరీ సమ్మెట వర్షన్ కోశాధికారి వంగాల రవీందర్ చారి లు తమ స్వంత ఖర్చులతో అన్న దానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ధోని రంజిత్ కుమార్ మాట్లాడుతూ తమ కోలాట ఎలాంటి లాబాపెక్ష లేకుండా ఎవరిని ఏమీ ఆశించకుండా అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. తాము చేస్తున్న సేవా కార్యక్రమంను గుర్తించి తిరుమల తిరుపతి దేవాస్థానం 9 జులై 2024 న గుర్తింపు సర్టిఫికెట్ అందచేసిందన్నారు. తిరుమల తిరుపతి దేవుని ఆశీస్సులతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వీరామంగా నిర్వహిస్తామని రంజిత్ కుమార్ తెలిపారు.

## గుండాయి పేటలో పులి కలకలం..





**కొమురం భీం ఆసిఫా బాద్ ప్రతినిధి, డిసెంబర్ 19(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని గుండాయి పేట గ్రామ సమీపములోని వ్యవసాయ చేనుల్లో పులి సంచారం కలకలం రేపింది. గురువారం గుండాయిపేట గ్రామానికి చెందిన జాడే నవీన్ ఉదయం తన వ్యవసాయ పత్తిచేనుకి వెళ్ళగా అక్కడ పులి కనిపించడంతో భయందోళనకు గురై పరుగులు తీస్తూ గ్రామానికి చేరుకున్నాడు. వెంటనే గ్రామస్థులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని కాగజ్ నగర్ ఎఫ్డిఓ వినయ్ కుమార్ సాహు సిర్పూర్ ఎఫ్ఆర్ఓ ఇక్బాల్, ఎఫ్ఎస్ఓ తుకారామ్ నాయక్ అటవీ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఘటన స్థలములో పెద్దపులి పాద ముద్రలను గుర్తించారు. గుండాయిపేట గ్రామ సమీపంలోని వార్ధా నది ఆవలి ఒడ్డున గల మహారాష్ట్ర నుంచి పులి వచ్చినట్లుగా ప్రాథమికంగా గుర్తించినట్లు ఎఫ్డిఓ సాహు తెలిపారు. రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యవసాయ చేలకు విద్యుత్ తీగలు అమర్చవద్దన్నారు. వీటి కారణంగా పులికీ ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. పులి సంచరిస్తున్న నేపథ్యంలో వ్యవసాయ చేనులకు వెళ్ళవద్దని రైతులకు సూచించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పులి కదలికలపై అటవీశాఖ అధికారులు ఆరా తీశారు.

**ప్రజలకు అవగాహన...**

వ్యవసాయ చేనులల్లో పులి సంచరిస్తున్న నేపథ్యములో కౌటాల ఎస్సై మధుకర్, అటవీశాఖ అధికారులు మండలం లోని గుండాయి పేట, వైగామ్, వీర్ధండి, మొగడ్ ధగడ్, గుడ్లబోరి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా వ్యవసాయ చేనులకు వెళ్ళవద్దని సూచించారు.

# ఆసీస్ మీడియాపై కోహ్లీ గుస్సా

ఆస్ట్రేలియన్ మీడియాతో భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ గొడవ పడ్డాడు. మెల్ బర్న్ ఎయిర్‌పోర్టులో ఈ ఘటన చోటు చేసుకుంది. ఒక్కసారిగా విలేకరులపై కోపానికి వచ్చిన కోహ్లీ.. తర్వాత జరిగింది తెలుసుకుని కూలయ్యాడు. నిజానికి బ్రిస్బేన్‌లో మూడో టెస్టు జరిగిన తర్వాత టీమిండియా నాలుగో టెస్టు వేదికైన మెల్ బోర్న్‌లోని ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో ఆసీస్ పేసర్ స్కాట్ బోలాండ్‌ను అప్పటికే ఆసీస్ మీడియా ఇంటర్వ్యూ చేస్తోంది. ఎప్పుడైతే కోహ్లీ తన కుటుంబంతో ఎయిర్‌పోర్టులోకి వచ్చాడో ఆసీస్ మీడియా ఫోకస్ అంతా కోహ్లీ ఫ్యామిలీపైకి షిఫ్టయ్యింది. ఇది గమనించిన కోహ్లీ.. మీడియా పర్సన్ వద్దకొచ్చి మాటల యుద్ధానికి దిగాడు. స్టార్ క్రికెటర్ అయిన కారణంగా ఇప్పటికే భారత్‌తో సహా కొన్ని దేశాల్లో కోహ్లీ ప్రైవసీ అన్నది లేకుండా పోతోంది. చాలాచోట్ల తను ఎంటరైన వెంటనే కెమెరాలను క్లిక్ మనిపిస్తూ గుమిగూడటం సహజంగా మారింది. దీంతో తన కుటుంబ సభ్యులు ముఖ్యంగా తన పిల్లలైన వామిక, అకాయ్‌లకు ప్రైవసీ కల్పించాలనే ఉద్దేశంతో వాళ్ల ఫొటోలు బయటకు రాకుండా కోహ్లీ జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. వాళ్లతో ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్నప్పటికీ, ఫేసులను కవర్ చేస్తూ కేర్ తీసుకుంటున్నాడు. అయితే ఎన్నిసార్లు జాగ్రత్త వహించినా, తన అనుమతి లేకుండా పిల్లల ఫొటోలు మీడియాలో తీసుకోవడంపై కోహ్లీకి అభ్యంతరం ఉంది. ఈ నేపథ్యంలో మెల్ బోర్న్ ఎయిర్‌పోర్టులో మీడియాపై కోహ్లీ గుస్సాకి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే మీడియా దగ్గరున్న ఫుటేజీని పరిశీలించిన తర్వాత కోహ్లీ కూలయ్యాడని తెలుస్తోంది. అయితే ఈ ఘటనలో మీడియా తన పిల్లల ఫొటోలు తీసుకోలేదని కోహ్లీ.. ఫుటేజీని పరిశీలించిన తర్వాత నిర్ణయానికొచ్చాడు. ఆ తర్వాత అక్కడున్న మీడియా వాళ్లకు షేక్ హ్యాండిచ్చి వివాదానికి ముగింపు పలికాడు. ప్రస్తుతం ఈ వివాదం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. వివాదానికి సంబంధించిన ఫుటేజీని సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మరోవైపు ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో కోహ్లీ అంతంతమాత్రంగానే రాణిస్తున్నాడు. ఇప్పటివరకు మూడు టెస్టులాడిన ఈ వెటరన్.. ఐదు ఇన్నింగ్స్‌లో ఒక్క సెంచరీ మాత్రమే సాధించగా, మిగతా నాలుగు ఇన్నింగ్స్‌లో




విఫలమయ్యాడు. అంతకుముందు కూడా కివీస్ సిరీస్‌లో తేలిపోయాడు. దీంతో మిగతా రెండు టెస్టుల్లో సత్తా చాటాలనే ఒత్తిడి కోహ్లీపై ఉంది. ముఖ్యంగా తనను ఇబ్బంది పెడుతున్న ఆఫ్ స్టంప్ బలహీనతను అధిగమనించాలని మాజీలు కూడా కోహ్లీకి సూచిస్తున్నారు. ఇక నాలుగో టెస్టుకు దాదాపు వారం రోజుల గ్యాప్ వచ్చిన క్రమంలో మరింత బాగా ఫోకస్ పెంచి సత్తా చాటాలని కోహ్లీ భావిస్తున్నాడు. ఐదు టెస్టుల బోర్డర్ – గావస్కర్ ట్రోఫీ సిరీస్‌లో తొలి మ్యాచ్‌ను 295 పరుగులతో భారత్ కైవసం చేసుకోగా, రెండోటెస్టును పది వికెట్లతో ఆసీస్ నెగ్గింది. వర్షం కారణంగా మూడో టెస్టు డ్రాగా ముగిసింది. దీంతో సిరీస్‌లో 1–1తో ఇరుజట్లు సమంగా ఉన్నాయి. ఈనెల 26 నుంచి మెల్ బోర్న్‌లో నాలుగోదైన బాక్సింగ్ డే టెస్టు జరుగుతుంది.

## పృథ్వీ షా చేసే హార్డ్ వర్క్‌పై

# పునరాగమనం ఆధారపడి ఉంది

### ముంబై క్రికెట్ అసోసియేషన్ అధికారి

ఫిట్‌నెస్ లేకపోవడంతోనే పృథ్వీ షాను విజయ్ హజారే ట్రోఫీకి ఎంపిక చేయలేదని ముంబై క్రికెట్ అసోసియేషన్(ఎంసీఏ) అధికారి ఒకరు స్పష్టం చేశారు. పృథ్వీ షా ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెట్టాలని సూచించారు. విజయ్ హజారే ట్రోఫీ కోసం ఎంపిక చేసిన ముంబై జట్టులో పృథ్వీ షాకు చోటు దక్కని విషయం తెలిసిందే. ఇటీవలే ముగిసిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబైకి ప్రాతినిథ్యం వహించిన పృథ్వీ షా ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. అండర్ 19 ప్రపంచకప్ విజయంతో భారత క్రికెట్‌లోకి తారా జువ్వలా దూసుకొచ్చిన పృథ్వీ షా అంతే వేగంగా జట్టుకు దూరమయ్యాడు. గాయాలు, చెడు స్నేహం, క్రమశిక్షణరాహిత్యం అతని కెరీర్‌ను దెబ్బతీసాయి. చివరకు ఐపీఎల్‌లో కూడా అన్‌సోల్డ్‌గా నిలిచాడు. రంజీ ట్రోఫీ మధ్యలోనే క్రమశిక్షణ రాహిత్యంతో ముంబై జట్టులో చోటు కోల్పోయాడు. ఇది అతనిపై తీవ్ర ప్రభావం చూపించింది. 6 ఏళ్ల పాటు అంటిపెట్టుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ ఐపీఎల్ 2025 మెగా వేలంలో వదిలేయగా.. ఒక్క ఫ్రాంచైజీ కూడా పృథ్వీ షాను తీసుకునేందుకు ఆసక్తి చూపలేదు. రూ. 75 లక్షల కనీస ధరకు కొనుగోలు చేయలేదు. ఫిట్‌నెస్, క్రమశిక్షణారాహిత్యంతో పక్కకుపెట్టేసాయి. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీతో మళ్లీ ముంబై జట్టులోకి రీఎంట్రీ ఇచ్చిన పృథ్వీ షా మళ్లీ పూర్వవైభవం అందుకుంటాడని అంతా అనుకున్నారు. కానీ విజయ్ హజారే ట్రోఫీకి ఎంపిక చేసిన జట్టులోనే పృథ్వీ షా చోటు దక్కించుకోలేకపోయాడు. తనను ఎంపిక చేయకపోవడంపై పృథ్వీ షా తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. తాను ఇంకేం చేయాలని ఆవేదన వ్యక్తం చేశాడు. దేవుడా చెప్పు.. నేను ఇంకేం చేయాలి. 65 ఇన్నింగ్స్‌లు.. 3399 పరుగులు.. 55.7 సగటు.. స్ట్రైక్‌రేట్ 126 నమోదు చేసినా.. నా ఎంపికకు ఇవి సరిపోలేదు. అయినా నీ(దేవుడి)పై నా నమ్మకం సడలదు. ప్రజలు కూడా నన్ను విశ్వసిస్తారని ఆశిస్తున్నా. ఎందుకంటే నేను ఖచ్చితంగా పునరాగమనం చేస్తాను. ఓం సాయిరామ్' అని ఇన్‌స్టా స్టోరీలో పృథ్వీ షా పేర్కొన్నాడు. ఈ పోస్ట్ నేపథ్యంలో ముంబై క్రికెట్ అసోసియేషన్ అధికారి అతని వేటుకు గల కారణాన్ని వెల్లడించాడు. 'పృథ్వీ షాను విజయ్ హజారే ట్రోఫీకి ఎంపిక చేయకపోవడానికి ప్రధాన కారణం అతని ఫిట్‌నెస్. అంతేకాకుండా అతని ప్రదర్శన కూడా గొప్పగా లేదు. ప్రధాన కారణం మాత్రం ఫిట్‌నెస్. ఇటీవల అతను ఆడిన మ్యాచ్‌లను చూస్తేనే ఈ విషయం అర్థమవుతోంది. అతన్ని పరిశీలిస్తే ఫిట్‌నెస్ లేదనే విషయం తెలుస్తోంది. పృథ్వీ షా ఫిట్‌నెస్ మెరుగుపర్చుకోవడంపై ఫోకస్ పెడుతాడని ఆశిస్తున్నాం. అతని ప్రతిభ గురించి అందరికి తెలిసిందే. పృథ్వీ షా చేసే హార్డ్ వర్క్‌పై అతని పునరాగమనం ఆధారపడి ఉంది. 'అని సదరు అధికారి స్పష్టం చేశాడు.

# టీమిండియా బ్యాక్ బోన్ అశ్విన్

- అశ్విన్ అంకితభావంగల క్రికెటర్
- సుదీర్ఘ సీజన్‌లో అశ్విన్ స్వదేశంలో అద్భుత ఫామ్



టీమిండియా దశాబ్దాల పాటు క్రికెట్‌ను శాసించిందంటే దానికి ప్రధాన కారణం స్పిన్ బౌలింగ్. బిషన్ సింగ్ బేడీ, దిలీప్ జోషీ, శివరామకృష్ణన్, అనిల్ కుంబ్లే, హర్భజన్ వంటి దిగ్గజ భారత స్పిన్నర్ల వారసత్వాన్ని కొనసాగించే బాధ్యత రవిచంద్రన్ అశ్విన్ పై పడింది. భారత జట్టు వెన్నుముకగా నిలిచి ఎన్నో చిరస్మరణీయ విజయాల్లో అశ్విన్ కీలక పాత్ర పోషించాడు. అశ్విన్ 106 టెస్టులు, 116 వన్డేలు, 65 %%20లు ఆడారు. టెస్టుల్లో 537, వన్డేల్లో 156, %%20లో 72 వికెట్లు తీశారు. అశ్విన్ 2010లో శ్రీలంకపై వన్డేల్లో, 2011లో వెస్టిండీస్ తో టెస్టుల్లో అరంగ్రేటం చేశారు. ఆడిలైడ్ లో అశ్విన్ తన చివరి టెస్టు మ్యాచ్ ఆడారు. టెస్టుల్లో 6 సెంచరీలు,14 హాఫ్ సెంచరీలతో 3503 పరుగులు చేశారు. ఆల్ రౌండర్ గా జట్టు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ప్రతీసారి అశ్విన్ జట్టు కోసం వంద శాతం కష్టపడేవాడు. 2021లో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా... ఆస్ట్రేలియాతో భారత్ తలపడింది. ఆ మ్యాచులో అయిదురోజు టీమిండియా గెలవాలంటే 407 పరుగులు చేయాలి. అది చాలా కష్టం. డ్రా చేయాలన్నా టీమిండియాకు తలకు మించిన భారమే. అయితే టీమిండియా అద్భుతంగా పోరాడింది. ఆసీస్ జట్టు విజయానికి అడ్డుకట్ట వేసింది. ఈ మ్యాచ్ ఓడిపోవడం ఖాయమని అంతా అనుకున్న వేళ.. విపరీతమైన వెన్ను నొప్పిలోనూ అశ్విన్ అద్భుత పోరాటంతో భారత జట్టును ఓడిపోకుండా కాపాడాడు. అశ్విన్ విపరీతమైన నొప్పితో పడుకున్నాడని.. ఉదయం లేచి కనీసం నిటారుగా కూడా నిలపడలేకపోయాడని.. అలాంటిది ఆట అంత అద్భుతంగా ఎలా ఆడగలిగాడో తనకు అర్థం కాలేదని అశ్విన్ భార్య చెప్పడం.. అశ్విన్ కు క్రికెట్ అంటే ఎంత ఇష్టమో చెప్తుంది. కనీసం కిందకు వంగి షూ లేసులు కూడా కట్టుకోలేకపోయిన అశ్విన్ ఆ మ్యాచులో సుదీర్ఘ ఇన్నింగ్స్ ఆడి మ్యాచ్ ను డ్రా చేశాడు. ఇలాంటి ఎన్నో ఇన్నింగ్సులను అశ్విన్ ఆడాడు. జట్టు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ప్రతీసారి వంద శాతం ప్రదర్శన ఇచ్చాడు. ఎన్నో రికార్డులను పాదాక్రాంతం చేశాడు. తాను ఎందుకు ప్రత్యేకమైన ఆటగాడినో ప్రతీసారి చాటి చెప్పాడు. ఒక మ్యాచులో విఫలమై తనపై తీవ్ర విమర్శలు వచ్చినా... తర్వాతి మ్యాచులో బంతితోనే దానికి సమాధానం చెప్పేవాడు. అందుకే అశ్విన్.. ఓ క్రికెట్ లెజెండ్.అశ్విన్ తన కెరీర్ లో 268 మంది లెఫ్ట్ హ్యాండర్లను అవుట్ చేశాడు. లెఫ్టాండర్లు క్రీజులో ఉంటే అశ్విన్ ఇక ఆగడు. బంతిని గింగరాలు తిప్పుతూ.. వికెట్లను గిరాటేస్తూ పెవిలియన్ కు పంపుతాడు. 2011/12లో వెస్టిండీస్‌తో జరిగిన అరంగేట్ర సిరీస్‌లో 22 వికెట్లు తీయడం ద్వారా అశ్విన్ తన కెరీర్‌లో అద్భుతంగా ఆరంభించాడు. 2015 నుంచి 2021 సీజన్ మధ్య, అతను ఆసియాలో 20.88, ఇంగ్లాండ్‌లో 27.00, ఆస్ట్రేలియాలో 27.50, వెస్టిండీస్‌లో 23.17 సగటుతో వికెట్లను తీశాడు. ఆ సమయంలో మరే బౌలర్ ఈ సగటుతో వికెట్లను తీయలేదు. 2016/17 సుదీర్ఘ సీజన్‌లో అశ్విన్ స్వదేశంలో అద్భుత ఫామ్ తో చెలరేగిపోయాడు. కేవలం నాలుగు సిరీసుల్లో 13 టెస్టు మ్యాచులు ఆడి 82 వికెట్లు సాధించాడు – టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒకే సీజన్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఈ 13 టెస్టుల్లో 4430 డెలివరీలు వేశాడు. వీటిలో భారత్ 10 టెస్టుల్లో భారత్ గెలిచింది. అశ్విన్ టీమిండియాకు ఎంత కీలకమైన ఆటగాడో చెప్పేందుకు ఇంతకంటే ఎక్కువ గణాంకాలు అవసరం లేదు. అశ్విన్ 537 టెస్ట్ వికెట్లలో 383 స్వదేశంలోనే వచ్చాయి. మురళీధరన్ (493), జేమ్స్ అండర్సన్ (438), స్టువర్ట్ బోర్డ్ (398) తర్వాత స్వదేశంలో ఎక్కువ వికెట్లు తీసిన నాలుగో బౌలర్ గా అశ్విన్ నిలిచాడు.

# మాకొద్దీ తెల్లదొరతనము

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులలో తన పాటలతో భారతజాతి గుండెల్లో విప్లవ స్ఫూర్తిని రేకెత్తించిన ఎందరో మహానుభావులలో గరిమెళ్ళ సత్యనారాయణ ఒకరు. ఈయన తెలుగువాడు. గాంధీబాటలో అహింసా పోరాట పద్ధతికి జైకొట్టిన గరిమెళ్ళ " బ్రిటీషువారు మన ప్రజల మధ్య రకరకాల భేదాలు సృష్టించి దేశ ప్రజల్ని చీల్చి పబ్బం గడుపుకుంటున్నారని, భారతీయుల అనైక్యతే వారి బలమని" అందువల్లే మనం విదేశీయులకు బానిసలయ్యామని వాపోయి వీరావేశంతో ఉద్యమంలోకి దూకారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఈయన రాసిన చాలా పాటలలో "మాకొద్దీ తెల్లదొరతనము..." అనే గీతం తెలుగువాడి నరాలలో ప్రవహిస్తున్న రక్తాన్ని మండించి విప్లవభావల వరదలను పొంగించింది. ఈ పాట ఆనాడు ప్రతి తెలుగు వాడి నోటా మార్మోగేది. ఆయనే స్వయంగా ఈ పాట పాడేవారు. ఈ ప్రత్యేక గీతం స్వాతంత్ర్యోద్యమ కాలంలో తెలుగువారి ఇళ్ళలో ప్రాచుర్యం పొందింది. ఈ పాటను స్వాతంత్ర్య సమరయోధులే కాకుండా పిల్లలు, యాచకులు, వివాహ వేడుకల్లో కూడా ఆలపించేవారు. ఆనోటా ఈనోటా ఈ పాట గురించి ఆనాటి తూర్పుగోదావరి, విశాఖపట్నం జిల్లాల కలెక్టర్ బ్రేకన్ చెవినపడి గరిమెళ్ళను పిలిపించి తన సమక్షంలో పాట పాడమన్నారు. గరిమెళ్ళ తన గాఢమైన, ఉప్పొంగుతున్న స్వరంతో పాట పాడినప్పుడు, కలెక్టర్ దాని తీవ్రత శక్తికి పూర్తిగా ఆకర్షితులయ్యారు. అది వినగానే ఆయనకు తెలుగు రాకపోయినా ప్రజల్లో విప్లవ స్ఫూర్తిని మేల్కొలిపే పాట శక్తిని గ్రహించి ఇలా అన్నారు. "నాకు భాష రాకపోయినా అది స్థానికుల్లో నింపే భావోద్వేగాన్ని నేను ఇప్పుడు అర్థం చేసుకున్నాను." అని తలచి గరిమెళ్లను వెంటనే అరెస్టు చేసి ఏడాది కఠిన కారాగార శిక్ష విధించారు. అయితే అప్పటికే ఈ పాట విస్తృతంగా వ్యాపించింది. కాంగ్రెస్ కార్యకర్తలు దీనిని పాడటం ప్రారంభించారు. వీధుల్లో కవాతు చేశారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. జైలు నుండి విడుదలైన తరువాత మరోసారి ప్రజల మధ్య నిరసన గీతాలను పాడటం ప్రారంభించారు. అతడిని వదిలేస్తే ప్రమాదమని గ్రహించిన కాకినాడ మేజిస్ట్రేట్ మళ్లీ రెండేళ్ళు జైలుశిక్ష విధించారు. ఆయన జైలులో ఉండగానే 1923లో ఆయన తండ్రి మరణించారు. క్షమాపణ చెబితే జైలునుండి ఒదులుతామని బ్రిటిష్ వారు చెప్పినా కూడా నిరాకరించి జైలులోనే ఉన్నాడు. అంతటి దేశభక్తుడు ఆయన. "దండాలు దండాలు భారత మాత " అనే గీతం కూడా ప్రజలను ఎంతగానో జాగృతం చేసి స్వాతంత్ర్య ఉద్యమంలోకి ఉరికే తెగువను కలగజేసింది. గరిమెళ్ళ గేయాలు జాతీయ వీరరసంతో తొణికిసలాడుతూ పాఠక జనాన్ని ఉగ్రరూతలూగించాయి. ఆయనంత ప్రసిద్ధినొందిన జాతీయకవి ఆ రోజుల్లో మరొకరులేరు. తెలుగునాట జాతీయ కవిత్వానికి ఒరవడి పెట్టిన కవి ప్రముఖుడు గరిమెళ్ళ. దేశభక్తి కవితలు వ్రాసి జైలుశిక్ష అనుభవించిన వారిలో ప్రథముడు గరిమెళ్ళ. తన దేశభక్తి గీతాలు, రచనలతో బ్రిటిష్ రాజ్ కు వ్యతిరేకంగా ప్రజలను ప్రభావితం చేసి, సమీకరించి అనేకసార్లు జైలు శిక్ష అనుభవించారు. నిజాయితీకి, నిర్భీతికి గరిమెళ్ళ మారుపేరుగా నిలిచారు



**స్వేచ్ఛా ప్రియుడు:** గరిమెళ్ళ సత్యనారాయణ 1893 జూలై 14న ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లా ప్రస్తుత పోలాకి మండలం ప్రియాగ్రహారం గ్రామంలో 1893 జూలై 14న వేంకట నరసింహం, సూరమ్మ దంపతులకు జన్మించారు. ప్రాథమిక విద్య స్వగ్రామమైన ప్రియాగ్రహారంలో సాగింది. విజయనగరం, మచిలీపట్నం, రాజమహేంద్రవరం మొదలైనచోట్ల పైచదువులు చదివారు. బిఏ చేశాక గంజాం కలెక్టర్ కార్యాలయంలో గుమస్తాగా కొంతకాలం పనిచేశారు. ఆ తరువాత విజయనగరం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా కొంతకాలం పనిచేశారు. అతని స్వేచ్ఛాప్రియత్వం వల్ల ఎక్కువకాలం ఏ ఉద్యోగమూ చెయ్యలేకపోయారు. గరిమెళ్ళ తెలుగు, తమిళం, కన్నడ భాషలలో అనర్గళంగా మాట్లాడగల పండితుడు. బహుభాషా కోవిదుడు. 1921లో స్వరాజ్య గీతాలు, 1923లో హరిజనులు పాటలు, దళితుల పాటలు రాశారు. తమిళం నుంచి తిరుక్కురళ్, నందియార్, కన్నడ నుంచి తాళ్లికోటను తెలుగులోకి అనువదించారు. భోగరాజు పట్టాభి సీతారామయ్య రచించిన ఎకనామిక్ కాంక్వెస్ట్ ఆఫ్ ఇండియా పుస్తకాన్ని, అలాగే హార్ట్ ఆఫ్ ది నేషన్ అనే మరో ఆంగ్ల కవితను తెలుగులోకి అనువదించారు. దుందుబి, వికారి అనే కలం పేరుతో వివిధ వారపత్రికలలో కూడా రాశారు. జీవనోపాధి కోసం 1933లో మద్రాసుకు మకాం మార్చి గృహలక్ష్మి పత్రికకు సంపాదకుడిగా పనిచేశాడు. తరువాత ఆచార్య ఎన్.జి.రంగా పత్రిక వాహినిలో సబ్ ఎడిటర్ గా చేరారు. ఆంధ్రప్రభ, ఆనందవాణి, ఆ తర్వాత ఫ్రీలాన్స్ జర్నలిస్టు పనిచేసారు.

**చివరి రోజులు:**

జైలు నుంచి విడుదలైన ఆయనను ఎక్కడికక్కడ ప్రజలు ఘనంగా సన్మానించారు. అయితే ఆయనను వరుస సమస్యలు చుట్టుముట్టాయి. అతని భార్య మరణించింది. అతనికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అప్పులు పెరగడంతో ఆస్తిని అమ్ముకోవాల్సి వచ్చింది. ఆయన అనేక పుస్తకాలు వ్రాశారు. కొంతకాలం లైబ్రరీ అధికారిగా పనిచేశారు. కాని పుస్తకాలు పెద్దగా అమ్ముడుపోలేదు. ఇది అతనిని ఆర్థికంగా దెబ్బతీసింది. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో వావిలాల వేంకటేశ్వర శాస్త్రితో పాటు, కాశినాధుని నాగేశ్వరరావు పంతులు కూడా ఆయనకు సహాయం చేశారు. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం ఆయనను చుట్టుముట్టాయి. చివరి సంవత్సరాల్లో ఒక కన్ను కోల్పోయారు. పక్షవాతం కూడా వచ్చింది. తన పాటలతో ప్రజలలో విప్లవ స్ఫూర్తిని రేకెత్తించిన వ్యక్తి పూర్తిగా దిక్కుతోచని స్థితిలో మంచానపడ్డారు. స్వాతంత్ర్యానంతరం మన పాలకుల వల్ల కూడా గరిమెళ్ళకు చెప్పుకోదగ్గ సహాయం లభించలేకపోవడం మనకు చాలా సిగ్గుచేటు. చరమ దశలో దుర్భరదారిద్ర్యాన్ని అనుభవించిన గరిమెళ్ళ 1952 డిసెంబర్ 18వ తేదీన ఒక నిరుపేదగా మరణించారు.

**జనక మోహన రావు దుంగ, ఫోన్ 8247045230**

# అగ్రరాజ్యంలో అక్రమ వలసలా!

డోనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టిన తరువాత అమెరికా లో కి వచ్చిన అక్రమ వలస దారులను వారి వారి స్వదేశాలకు పంపుతామని చెప్పడం ఒకింత ఆశ్చర్యం కలిగించే విషయమే. ఎందుకంటే దుర్భేధ్యమైన, శత్రువు కూడా చొరబడని దేశం లో అక్రమ వలసలు అంటే అది ఆదేశానికే ఒక సవాల్ వంటిది. అమెరికా లోకి అక్రమంగా ప్రవేశస్తున్నారంటే వారి సరిహద్దులు ,రక్షణ వ్యవస్థ అంత లోపభుయిష్టంగా ఉన్నాయా అనే అనుమానం కలుగుతుంది.విమానాలా ద్వారా వచ్చే విదేశీ పర్యాటకులను ఎయిర్ పోర్ట్ లో ఇమ్మిగ్రేషన్ అధికారులు గుర్తింపు పొందిన పాస్ పోర్ట్ లు, విస్తృత తనిఖీ చేసిన తరువాతనే అమెరికాలో అడుగు పెడతారు. ఇక సరిహద్దులలో వివిధ దేశాల వాళ్ళను అక్కడి అధికారులు వారి గుర్తింపు చూసి చూడకనే పంపుతున్నారా అనే ప్రశ్న ఉదయిస్తోంది. ఏ దేశం లోనైనా సరిహద్దులు చాలా పటిష్టంగా ఉంటాయి. అందులోను అమెరికా దేశంలో పహారా చాలా, చాలా పటిష్టం. మరి అక్రమంగా విదేశీయులు ఎలా వస్తున్నారు. అక్కడి అధికారులు అంత బలహీనులా లేక కావాలనే అలా చేస్తున్నారా ఈ విషయం అంత తేలికగా వదలకూడదు. అక్రమంగా వచ్చిన వారు అమెరికా వీధులలో స్వేచ్ఛగా తిరుగుతున్నారు అని ట్రంప్ చెప్పడం, ఆయన గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఈ విషయం తెలియదా! అక్రమంగా వచ్చిన వారి జాబితా మా దగ్గర ఉంది అని చెప్పడం, వారిని త్వరలోనే అమెరికా నుంచి వెళ్ళగొడతామని హాస్యాస్పదంగా ఉంది. ఇంతకు ముందు అమెరికా పీఠం ఎక్కిన వారు, ప్రస్తుతం బైడెన్ వంటి వారు ఆ పని చేయలేకనా అనే విషయం ట్రంప్ ఆలోచించాలి. మిగతా దేశాల్లోకి అక్రమంగా వెళ్ళ వచ్చేమో కాని అమెరికా వంటి దేశంలో అక్రమంగా వచ్చారు అంటే నమ్మ శక్యం కాకుండ ఉంది. గుర్తింపు పాస్ పోర్ట్ ఉన్న పర్యాటకులు కేవలం ఆరు నెలలు లేక ఆరు నెలల లోపే తమ స్వదేశాలకు వెళ్ళి, మళ్ళీ రావడం సభబే. ఎందుకంటే వారికి పాస్ పోర్ట్ పదేళ్ళ వరకు ఉంటుంది. ఈ లోపు రావడం, పోవడం అంతా ఓ పద్ధతిగా జరుగుతుంది. పర్యాటకులు అక్రమంగా రానే రారు. వచ్చినా ఇమ్మిగ్రేషన్ వాళ్ళ దృష్టిలో పడతారు. కనుక అటువంటి సాహసం ఎవరూ కూడా చేయరు. కెనడా, మెక్సికొ, ఎల్ సాల్వడర్ దేశాల నుంచి అక్రమ వలసలు ఉన్నాయని ట్రంప్ భోగట్టా. ఇందులో భారత్ కూడా ఉందని చెప్పడం బాధాకరం. మిగతా దేశాల మాటేమోకాని అమెరికాలోకి భారతీయులు ఎవరూ అక్రమంగా వచ్చే సాహసం చేయరు, అటువంటి పనికి పూనుకోరు. అమెరికా లో ఉండే భారతీయులు గ్రీన్ కార్డు కలిగి ఉన్నారు. మిగతా వారు వారి చట్టం నిర్దేశించిన ప్రకారం చదువు కోవడమో, ఉద్యోగం చేయడమో చేస్తున్నారు. ఒక క్రమ పద్ధతిగా భారతీయులు ఉన్నారు. వాళ్లను ఏమి తప్పు పట్టవలసిన అవసరం లేదు. ఏది ఏమైనా ఒక దేశంలోకి అక్రమంగా వచ్చారు అంటే అక్కడి అధికారుల బాధ్యతా రాహిత్యం కిందకే వస్తుంది.

**– కనుమ ఎల్లారెడ్డి, 93915 23027.**



# చలికాలంలో ఫిట్‌గా ఉండాలంటే!



చలికాలంలో బరువు తగ్గాలన్నా.. శారీరక, మానసిక ఫిట్‌నెస్ ఉండాలన్నా.. కాస్త సవాళే. మిగతా సీజన్‌లా ఉదయాన్నే నిద్రలేవటం కష్టం. ఈ కష్టమైన పరిస్థితుల మధ్య స్మార్ట్‌గా వ్యవహరిస్తే ఫిట్‌నెస్‌తో పాటు ఆరోగ్యంగా ఉండవచ్చు.

చలికాలంలో వర్కవుట్స్ చేయకుండా ఉదయాన్నే నడక, రన్నింగ్ చేయటం వల్ల ఉపశమనం పొందుతారు. రక్తప్రసరణ సాఫీగా జరగటమే కాకుండా నిద్రమత్తు వదులుతుంది. జాగింగ్ తర్వాత శరీరాన్ని స్ట్రెచ్ చేయటం చేయాలి. ఎలాంటి గాయాలపాలు కాకుండా జాగ్రత్తగా స్ట్రెచ్ చేసుకోవాలి. ఇక సూర్యనమస్కారాలు చేయటం కూడా మంచిది. దీని వల్ల విటమిన్-డి శరీరానికి అందుతుంది. ఒత్తిడి ఉండే మాత్రం కచ్చితంగా మెడిటేషన్ చేయటం మంచిది. దీని వల్ల మెంటల్లీ బ్యాలెన్స్ అవుతారు. ప్రశాంతత వస్తుంది.



చలికాలంలో దగ్గులు, ఇతర సీజనల్ సమస్యలు ఎదురవుతాయి. అందుకే సూప్స్, గ్రీన్‌టీ లాంటివి వేడివేడిగా తీసుకోవాలి. ఏదైనా సరే తాజా ఆహారం తినటం వల్ల వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది. యోగాకి అధిక సమయం కేటాయించడం, సోషల్ మూవింగ్ ఉండటం వల్ల ఉపశమనం పొందుతారు. చలికాలంలో శరీరం యాక్టివ్‌గా ఉండాలంటే ఫిట్‌నెస్ తప్పనిసరి. సరైన నిద్ర, తాజా ఆహారం తిన్నప్పుడే ఫిట్‌గా ఉంటారు.



# 'గేమ్ ఛేంజర్' నుంచి మరో సాంగ్..

'ధోప్' ప్రోమో రిలీజ్ ఎ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ నటిస్తున్న హై వోల్టేజ్ యాక్షన్ మూవీ గేమ్ ఛేంజర్ . తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్  ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథను అందిస్తున్నాడు. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ మూవీ కోసం మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే.

ఆచార్య సినిమా వచ్చిన ఈ సినిమా డిజాస్టార్ అవ్వడంతో వారి ఆశలన్నీ ప్రస్తుతం వస్తున్న గేమ్‌ఛేంజర్ పైనే ఉన్నాయి. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. ఇక ఈ సినిమాను సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్.

ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు మూడు పాటలను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మూవీ నుంచి మరోసాంగ్‌ను విడుదల చేయబోతున్నారు మేకర్స్. ఈ మూవీ నుంచి 'ధోప్' అనే పార్టీ సాంగ్‌ను డిసెంబర్ 21న రిలీజ్ చేయునున్నట్లు ప్రకటించారు మేకర్స్. ఈ సందర్భంగా సాంగ్ ప్రోమోను పంచుకున్నారు.

సోయగం
Soyagam